# రూ.5,875 మద్దతు ధరతో శనగ పంట కొనుగోలు : జాయింట్ కలెక్టర్



**-రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**

**ఆలూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన శనగ పంటను క్వింటాం రూ. 5,875 ల మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోస పోవద్దని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ రైతులకు సూచించారు. బుధవారం మండలంలో మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న కేం ద్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన కొనుగోలు ప్రక్రియను, తూకం, రికార్డుల నిర్వహణను, రైతుల సౌకర్యాలపై సమీక్ష చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు శనగ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పారదర్శకంగా కొనుగోళ్ళు చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు మండలంలో మొత్తం 252 మంది రైతులు శనగ అమ్మకానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇంకా రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు వెంటనే నమోదు చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరను ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే సంభంధిత వ్యవసాయశాఖ లేదా కొనుగోలు కేంద్ర అధికారులను సంప్రధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, తహాసిల్దార్ శోభా సువర్ణమ్మ, వ్యవసాయ అధికారి వెంకటేష్ గౌడ్, సంభంధిత అధికారులు, మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్షలు వెచ్చించినా..
# లక్ష్యం నెరవేరని.. చెత్త షెడ్లు..!



**: కొత్తపల్లి మండలంలో శిథిలావస్థకు చేరిన కేంద్రాలు..**
**: నిరుపయోగంగా 10 షెడ్లు.. పట్టించుకోని అధికారులు..**



**కొత్తపల్లి, ఫిబ్రవరి25,ప్రభాతవార్త :**
గ్రామాలన్నీ పరిశుభ్రంగా ఉండాలి.. చెత్త నుంచి సంపద సృష్టించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఘన వ్యర్థాల సంపద నిర్వహణ కేంద్రాలు నేడు నిరుపయోగంగా మారి వెక్కిరిస్తున్నాయి. కొత్తపల్లి మండల పరిధిలో లక్షలాది రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించి నిర్మించిన ఈ షెడ్లు నేడు అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా, పశువుల పాకలుగా దర్శనమిస్తున్నాయి. అసంపూర్తిగా ప్రపోజల్స్.. అధ్వాన్నంగా నిర్మాణాలు గత 2018 సంవత్సరంలో మండల వ్యాప్తంగా సుమారు 12 చోట్ల ఈ షెడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అందులో భాగంగా 10 చోట్ల యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలను పూర్తి చేశారు. అయితే, నిర్మాణం పూర్తి చేసుకున్న నాటి నుంచి నేటి వరకు ఈ షెడ్లలో ఒక్క రోజు కూడా వ్యర్థాల నిర్వహణ చేపట్టిన దాఖలాలు లేవు. నిర్వహణ లోపం, అధికారుల పర్యవేక్షణ కరువవ్వడంతో ఈ షెడ్లు ఇప్పుడు పూర్తిగా విరిగిపోయి శిథిలావస్థకు చేరుకున్నాయి. పేరుకుపోయిన చెత్త.. విరిగిపోయిన రేకులు కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన ఈ ప్రాజెక్టు క్షేత్రస్థాయిలో విఫలమైంది. పది షెడ్లు నిర్మించినా, వాటిలో అవసరమైన యంత్ర సామాగ్రి లేకపోవడం, విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ప్రస్తుతం చాలా చోట్ల షెడ్ల పైకప్పు రేకులు గాలికి కొట్టుకుపోయి, గోడలు బీటలు వారి ప్రమాదకరంగా ఉన్నాయి. చెత్తను వేరు చేయాల్సి న చోట పిచ్చి మొక్కలు మొలిచి అడవిని తలపిస్తున్నాయి.

**చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ :**
ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నా అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడటం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, శిథిలావస్థకు చేరిన ఈ షెడ్లను పునరుద్ధరించి, గ్రామాల నుంచి సేకరించిన చెత్తను శాస్త్రీయంగా శుద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# సేవ్ పునర్విక.. సక్సెస్..!

- సేవ్ పునర్విక సక్సెస్
- చికిత్సకు అవసరమైన డబ్బు వచ్చినట్లే...
- ఇక ఎవరూ విరాళాలు ఇవ్వవద్దు
- తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరించే అవకాశం
- కర్నూలులో పోలీస్ అధికారులను కలిసిన పాప తండ్రి సురేష్





పసిపాప ప్రాణం కాపాడే ఆపరేషన్ ఖీఖీ సేవ్ పునర్వికఖీఖీ కార్యక్రమం సక్సెస్ అయ్యింది. తెలుగు రాష్ట్రాల నుంచి విదేశాల వరకు దాతలు స్పందించారు. ఎందరో దాతలు వారికి తోచిన సహాయం అందించారు. పాప చికిత్సకు అవసరమైన డబ్బు సమకూరింది. ఆసుపత్రిలో ఉన్న చిన్నారి పునర్వికకు అవసరమైన రూ 16 కోట్ల విలువచేసే జోల్ జెన్ స్మా ఇంజక్షన్ అందించనున్నారు. ఈ సందర్భంగా చిన్నారి తండ్రి సురేష్ కర్నూల్ కి వచ్చారు. చికిత్సకు మరియు విదేశాల నుంచి మందుల కొనుగోలుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ కు అవసరమైన పనుల్లో అధికారులను కలిశారు. అదే క్రమంలో పోలీస్ అధికారులను కలిసి పాప చికిత్సకు సేకరించిన విరాళాల పై వివరణ ఇచ్చారు. అంతేగాక తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరిస్తుండడంతో విరాళాలు ఇవ్వడం ఆపేయాలని సోషల్ మీడియా ద్వారా ప్రకటించినట్లు పోలీసులకు చెప్పారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఈ విషయంపై కర్నూలు జిల్లా అధికారులకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం. ఆ మేరకు సురేష్ ను అధికారులు పిలిపించారు. మరి ఇందులో నారా లోకేష్ నుంచి కూడా విరాళాలు అందుతాయా.. లేక సేవ్ పునర్విక కార్యక్రమాన్ని అడ్డుపెట్టుకొని తప్పుడు వ్యక్తులు విరాళాలు సేకరించడం పై విచారిస్తున్నారా.. అనే విషయంపై స్పష్టత లేదు. ఏది ఏమైనా చిన్నారి పునర్విక కు చికిత్స జరుగుతుందనే విషయం అందరికీ సంతోషకరంగా ఉంది. అదేవిధంగా స్పందించిన దాతలు పట్ల కూడా అభిమానం వెలిబుచ్చుతున్నారు.

**కర్నూలు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన జంపాల మంగలి సురేశ్‌కుమార్, పుష్పావతి దంపతులకు ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. కుమార్తె పేరు పునర్వికశ్రీ.. 2025 మే 12న జన్మించింది. ఆ చిన్నారి ఆరు నెలలైనా తన శరీరాన్ని కదిలించలేకపోయేది.. తల్లిదండ్రులు వెంటనే కర్నూలులోని ఆస్పత్రులకు తీసుకెళ్లారు. అక్కడ డాక్టర్ల సూచన మేరకు హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.. అక్కడ చిన్నారిని పరీక్షించిన డాక్టర్లు.. అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ అనే జన్యుపరమైన సమస్య ఉందని చెప్పారు. ఈ సమస్య ఉన్నవారి వెన్నెముకలోని కణాలు దెబ్బతిని కండరాల బలహీనత, క్షీణత ఉంటుంది.. అందుకే ఆ పాప తన శరీరాన్ని కదిలించలేకపోయింది. ఈ వ్యాధికి సంబంధించి ఒకే ఒక్కసారి జోల్‌జెన్‌స్మా ఇంజెక్షన్ ఇవ్వాల్సి ఉంటుంది.. దాని విలువ అక్షరాలా రూ.16 కోట్లు.
చిన్నారి పునర్వికశ్రీ తండ్రి సురేశ్ వెల్దుర్తి కొత్తబస్టాండ్ సమీపంలో చిన్న షాపులో సెలూన్ నిర్వహించుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఆ కుటుంబానికి..



# లంచం..లంచం..లంచం..!

**: బర్త్ నుండి డెత్ సర్టిఫికెట్ వరకు, తగ్గేదేలే..**
**: ఓ అధికారి రెవెన్యూ కార్యాలయంలో అవినీతి లీలలు**

**డివిజన్ కేంద్రమైన ఆదోని రెవెన్యూ కార్యాలయంలో రోజురోజుకు కానిది పెరుగుతుందని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి ఆదోని తాసిల్దార్ కార్యాలయం విషయానికొస్తే ఏ పని జరగాలన్న లంచం లంచం లంచం ఏ పనికైనా చేయి తడపనిదే ఏ ఒక్క పని జరగడం లేదనేది జగమెరిగిన సత్యం. సమాజంలో మెడికల్,ఎడ్యుకేషన్ మాఫియా కన్నా రెవిన్యూ మాఫియా జోరుగా ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్న వైనం స్పష్టంగా కనిపిస్తుంది.**

**ఆదోని ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**
తల్లి బిడ్డకు జన్మనిస్తే ఆ బిడ్డ పుట్టిన మొదలుకొని కాలం చేరిన వ్యక్తి మరణ ధ్రువీకరణ పత్రం వరకు ముడుపులు ఇవ్వనిదే పని జరగదనే సంగతి అందరికీ తెలిసిన విషయమే.. ఇవన్నీ ఒక ఎత్తు అయితే రెవెన్యూ కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారి అవినీతి లీలలు మరొక ఎత్తుగా కనిపిస్తున్నాయి. రెవెన్యూ కార్యాలయంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతున్నా.. ఉన్నత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. చివరకు రెవెన్యూ కార్యాలయము రౌండ్ సీల్ వేసేందుకు కూడా మామూలు తీసుకునే పరిస్థితి ఉందంటే అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అందరికీ ఈపాటికి అర్థమయ్యే ఉంటుంది. మండల రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మరో కోణం బయటపడింది. కార్యాలయానికి వచ్చిన పబ్లిక్ నుండి సీల్ వేసేందుకు కూడా జూనియర్ అసిస్టెంట్ అటెండర్ ద్వారా పని పూర్తి చేసి ముడుపులు తీసుకోవడం రివాజుగా మారిందంటే అతిశయోక్తి కాదు. మొత్తంగా మండల రెవెన్యూ కార్యాలయ పనితీరు అవినీతి మయం అవ్వడమే కాకుండా ఇష్టారాజ్యంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. రెవెన్యూ కార్యాలయాన్ని ఒక ఉన్నత స్థాయి అధికారి తమ గుప్పిట్లో పెట్టుకుని సొంత వ్యవహారంలా అవినీతి లో మునుగుతూ ఎవరైతే పనికి పేమెంట్ ఇవ్వడం జరుగుతుందో వారి పనులు లీగలైన ఈ లీగల్ అయినా త్వరితగతిన చేయడం జరుగుతుంది. ఆ ఉన్నత స్థాయి అధికారి లీలలు ఇంతింత కాదయా అన్న నేపథ్యంలోనే మరొక అవినీతి మజిలీ బయటపడింది. ఎన్నికల విధులు నిర్వహించకుండా పక్కనపెట్టి కొందరు రాజకీయ నాయకులతో కుమ్మక్కై , డిజిటల్ కి తన సొంతం అనుకొని వెబ్ ల్యాండ్ వర్క్ చేస్తూ ముటేషన్ ఫైళ్ళ పనులకు లంచం తీసుకోవడం రివాజుగా మారిందంటే అతిశయోక్తి కాదు. చేయి తడపని ఫైళ్లను అలాగే ఉంచడం జరుగుతుంది కూడా. ఎన్నికల విధులు ఎలక్షన్ ఆపరేటర్ చేయకుండా ప్రభుత్వ నిబంధనలను ఉత్తర్వులను గంగలో కలిపి ఇష్టానుసారంగా ఇష్టారాజ్యంగా ఆ ఉన్నత స్థాయి అధికారి దొర ఆదేశాల మేరకు ఎలక్షన్ ఆపరేటర్ స్థానే రెవెన్యూ ఆపరేటరుగా అన్నీ తానై పనులను చక్కబెట్టడం జరుగుతుందనే విషయం బహిరంగ రహస్యమే. ఇలాగే ఎన్నికల విధులను నిర్వర్తించకుండా ఇతర రెవెన్యూ కేటగిరీల కింద పనులను నిర్వహిస్తున్నందున ఆదోని డివిజన్లోని ఎమ్మిగనూరు మండల రెవెన్యూ కార్యాలయ ఎలక్షన్ ఆపరేటర్ను ఏసీబీ వారు సర్వీస్ నుండి రిమూవ్ చేసిన సంగతి తెలిసిన విషయమే. అంతేకాకుండా అదే సమయంలో వీఆర్వో నుండి తహసిల్దార్ వరకు మొత్తంగా 21 మందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్న సంఘటన ఇదివరకే అందరికీ తెలిసే ఉంటుంది. ఈ నేపథ్యంలోనే అనకాపల్లి

• వివరాలు 2లో

# నేర నియంత్రణే.. లక్ష్యం..!

: నెలవారి క్రైమ్ రివ్యూ మీటింగ్
: డ్రంక్ అండ్ డ్రైవ్, గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి
: ప్రతి సబ్‌డివిజన్‌లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు
: ఫిర్యాదులపై సత్వర స్పందనకు ఆదేశాలు





**కర్నూలు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**
జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటో రియంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పోలీసు స్టేషన్లను ఆశ్రయించే బాధితుల ఫిర్యాదులపై సత్వరమే స్పందించి న్యాయం చేయాలని తెలిపారు. నేర నివారణే ప్రథమ లక్ష్యంగా పనిచేస్తేనే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందన్నారు. కార్డన్ సెర్చ్‌లు, రాత్రి గస్తీలు, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్, పల్లె నిద్ర కార్యక్రమాలు, గ్రామాల సందర్శనలు, ఆకస్మిక తనిఖీలు, బైండోవర్‌లు, పీడీ యాక్టులు నమోదు వంటి చర్యలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజా శాంతికి భంగం కలిగించే వారిపై జిల్లా బహిష్కరణలు, పీడీ యాక్టులు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు, మిస్సింగ్, చీటింగ్, దొంగతనాలు, ప్రాపర్టీ కేసులపై సమీక్ష నిర్వహించి, దొంగతనాల కేసుల ఛేదనతో పాటు రికవరీలు పెంచాలని సూచించారు. పోక్సో కేసుల్లో నిర్దేశిత గడువులోపు చార్జ్ షీట్లు దాఖలు చేయాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఆదివారం సాయంత్రం వాహనాల తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. డీజీపీ చేపట్టిన "వజ్ర ప్రహార్" కార్యక్రమంలో భాగంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. రౌడీ, హిస్టరీ షీటర్లపై నిఘా పెంచి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలు కట్టుదిట్టం చేయాలని పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి సబ్‌డివిజన్‌లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి, డ్రోన్ కెమెరాలతో పెట్రోలింగ్ చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై వెంటనే కేసులు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేయాలని తెలిపారు. పెండింగ్ కేసుల దర్యాప్తులను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, హేమలత, భార్గవి, డీపీఓ ఏఓ విజయలక్ష్మీ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# సోలార్ ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధిః**
జిల్లాలో అమలులో ఉన్న సోలార్ విద్యుత్ పథకాల పురోగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను అదేశించారు. బుధవారం కలెక్టంర చాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఏపీఎస్‌పీడిసిఎల్ పర్యవేక్షణ ఇంజనీర్ సుధాకర్ కార్యనిర్వాహణ ఇంజనీర్లు సోలార్ వెండర్లతో కలిసి వివిధ పథకాల అమలుపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ పిఎం కుసుమ్-సి పథకం కింద జిల్లాలో చేపట్టిన 9 పనులలో 4 పనులు ఇప్పటికే స్థలాలు ఖరారు చేశామని మిగిలిన పనులకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఖరారైన నాలుగు పనులకు తక్షణమే కార్యచరణ ప్రారంభిచాలని ఆమె స్పష్టం చేశారు. ఈపథకం ద్వారా రైతులకు పగటిపూట నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 117 ఎకరాల విస్తీర్ణంలో 29 మెగావాట్ల సామార్థ్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి వృద్ధి ఇన్‌ఫ్రాటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు లెటర్ ఆఫ్ అవార్డు (ఎల్ఓఏ) జారీ చేసినట్లు వెల్లడించారు. పంప్ సెట్లకు నిరంతర సౌర విద్యుత్ సరఫరా కల్పించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**పిఎం సూర్యఘర్ అండ్ రూఫ్ టాప్ సోలార్ః**
పిఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలియోజన మరియు రూఫ్ టాప్ సోలార్ (ఆర్‌టిఎస్) ప్లాంట్ల అమలునపై కూడ ప్రత్యేక దృష్టిసారించాలని కలెక్టర్ తెలిపారు. క్యాపెక్స్ విధానం కింద ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు కేటాయించిన రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటును వేగవంతంగా పూర్తిచేయాలని వెండర్లను అదేశించారు. ఈపథకాల పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఏపీఎస్పీడిసిఎల్ సిబ్బంది, సోలార్ వెండర్లను సంయుక్తంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ రాయితీలు, బ్యాంకు రుణ సౌకర్యాల వివరాలను వినియోగదారులకు స్పష్టంగా తెలియజేసి రిజిస్ట్రేషన్ల సంఖ్యను పెంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో సోలార్ ప్రాజెక్టుల సమర్థ అమలుతో రైతులు గృహ వినియోగ దారులు తక్కువ ఖర్చుతో పునరుత్పాదక శక్తి అధారిత నాణ్యమైన విద్యుత్‌ను పొందగలని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు శాశ్వత విద్యుత్ పరిష్కారాల దిశగా జిల్లా ముందంజలో నిలవాలని ఆమె అకాంక్షించారు.

# ఆలూరు గడ్డ.. వైకాపా పార్టీకి అడ్డా..!



**- 2029లో జగనన్న ముఖ్యమంత్రి కావడం తథ్యం : ఆలూరు వైకాపా ఎమ్మెల్యే**

**హొళగుంద, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;**
ఆలూరు నియోజకవర్గం వైఎస్సార్సీపీ పార్టీకి అడ్డా అని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలకేంద్రమైన హొళగుందలోని ఎస్.ఆర్.ఫంక్షన్ హాల్‌లో వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల కన్వీనర్ షఫీవుల్లా ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడారు. వైకాపా అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాబోయే 2029లో అన్ని స్థానాల్లో వైసీపీ జెండాను ఎగుర వేస్తామని, జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఇప్పటి వైకాపా పార్టీ వరకు హొళగుంద మండల ప్రజలు మెజార్టీ ఇస్తున్నారన్నారు. హొళగుంద మండల ప్రజలు తనను ఎంతగానో ఆదరించి 2024లో వైకాపా తరపున నిలబడిన తన గెలుపుకు బ్రహ్మారథం పట్టారన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని, సాక్షాత్తు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ భర్త ప్రభాకర్ చెప్పారని ఆయన అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలను గెలిపించుకునే దిశగా ముందుకెళ్తామన్నారు. గ్రామాల్లోని వైకాపా నాయకులు, కార్యకర్తలు సర్పంచులు, ఎంపీటీసీల గెలుపుకు సహకరించాలని కోరారు. కష్టపడిన ప్రతి కార్యకర్తను తాను గుర్తించి రాబోయే రోజుల్లో వారికి న్యాయం చేస్తానని సభా ముఖంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆలూరు నియోజకవర్గంలో ప్రధానంగా తాగునీరు, రోడ్లు బాగు చేయాలని తమ నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా నేను ముఖ్యమంత్రి అవ్వగానే ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయినా అభివృద్ధి లేదన్నారు. మండలంలోని వైకాపా కార్యకర్తలు, నాయకులు చిన్నపాటి మనస్పర్థలు ఉన్నా తనదృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతిఒక్క కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. కార్యకర్తలే తన బలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యేకు పూలమాలలు, శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె.గిరి, వైకాపా సీనియర్ నాయకులు కోగిలతోట శేషప్ప, ఎంపీపీ తనయుడు ఈషా, వైకాపా నాయకులు కాకి పక్కీరప్ప, మౌనేష్, తండా సర్పంచ్ రాము నాయక్, ఎంపీటీసీ నాయక్, మృత్యుంజయ, కో కన్వీనర్ సులువాయి కన్నయ్య, హెబ్బటం శ్రీనివాసరెడ్డి, మార్లమడికి చంద్ర, సింధువాళం కృష్ణయ్య, నెరణికి రవి, రఫిక్, పెద్దహ్యాట శేఖర్, శేషప్ప,తదితరులు పాల్గొన్నారు.

# 20కిలోల గంజాయి స్వాదీనం.. ఇద్దరు విక్రేతలు అరెస్టు



**నంద్యాల, పిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల పట్టణ శివారులో ఉన్న జగజ్జననీ నగరు చెరువు కట్ట వద్ద గుట్టుచప్పుడు కాకుండా గంజాయి అమ్ముతున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేశామని ఎయస్‌పి జావళి చెప్పారు. జిల్లాయస్‌పి సునీల్‌షేరాన్ అదేశాలమేరకు అపరేషన్ వజ్రప్రవార్ బాగంగా నంద్యాల ఒకట సిఐ సుదాకరరెడ్డినేతృత్వంతో ఎయస్‌పి జావలి సారథ్యంలో నంద్యాల పట్టణంలోని జగజ్జననీ నగరులో ఇద్దరు యువకులు దాసరి కళ్యాన్, మాందాపురం మనోహన్ లు గుట్టుచప్పుడు కాకుండాగంజాయి విక్రస్తుండగా పటుటకున్నారు. ఈసందర్భముగా ఎయస్‌పిజావలి మాట్లాడుతూ ఈ ఇద్దరు యువకులు వైజాగ్ సమీపములో ఉన్న అరకులో కిలో రూ 4000కు గంజాయిని కొనుగోలు చేసి నంద్యాల 100గ్రాముల ప్యాకెట్‌లు తయారు చేసి ఒక్కొక్క ప్యాకెట్ రూ 2000లకు విక్రియిస్తున్నారని చెప్పారు. కళాశాల విద్యార్థులే ప్రదాన టార్గెట్ విక్రయాలు జరుపుతున్నారని చెప్పారు. వీరి వద్దనుండి గంజాయియే కాకుండా రెండు సెల్ పోన్‌లు స్వాదీనము చేసుకుని నెట్ వర్క్‌పై లోతైన దర్యాప్తు చేపట్టామని అమె చెప్పారు. ముఖ్యంగా అరకు మూలాలపై దృష్టి సారించామని చెప్పారు.

# కల్తీ కల్లును అరికట్టి, వాటిని అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

: ఏఐవైఎఫ్



**కర్నూలు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆదోని పట్టణం మరియు పరిసర గ్రామాల్లో ఎక్సైజ్ శాఖ పరిధిలో అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా కల్తీ కల్లు డిపోలు నిర్వహిస్తూ అనేక కల్లు దుకాణాలకు కల్తీ కల్లు సరఫరా చేస్తున్న వారిపై చర్య తీసుకోని, కల్తీ కల్లు నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సూపరింటెండెంట్ సుధీర్ బాబును కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, మాట్లాడుతూ ఆదోని పట్టణ శివారులో అక్రమార్కులు చట్టబద్ధ అనుమతులు లేకుండా కల్తీ కల్లు డిపో ఏర్పాటు చేసి కల్లు విక్రయిస్తున్నారని, దీనివల్ల పేద మరియు కూలీ వర్గాల ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురవుతూ ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయని ఆయన విమర్శించారు. గతంలో రాష్ట్రంలో కల్తీ మద్యం ఘటనల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయిన దృష్ట్యా, ఇదే పరిస్థితి ఆదోనిలో పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కల్తీకల్లు అరికట్టే ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానిక ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుందని కావున ఇలాంటి వాటిపై ప్రత్యక్ష దాడులు నిర్వహించి కల్తీకల్లు అరికట్టడమే కాకుండా వాటి నిర్వహిస్తున్న యాజమాన్యాలపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేసి కల్తీకలనుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారి డిమాండ్ చేశారు అలా కాను పక్షంలో ఏ ఐ వై ఎఫ్ గా కల్తీ కళ్ళు దుకాణాలపై ప్రత్యక్ష దాడులు నిర్వహిస్తామని దానికి ప్రభుత్వ అధికారులు బాధ్యత వహించవలసి వస్తుందని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఆదోని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రమేష్, అజిత్, కర్నూల్ నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు కళాఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**వెల్దుర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఏపి అంగన్‌వాడీవర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు బుధవారానికి 3వ రోజుకు చేరుకున్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు చాందినీ ఆధ్వర్యంలో వెల్దుర్తి తహశీల్దార్ కారా ్యలయం ఎదుట వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీటీచర్లు సుజాత, సుగుణ, సునీత, శాంతమ్మ, మౌలాలమ్మ రిలేనిరాహారదీక్షలో కూర్చున్నారు. వీరికి కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాష సంఘీభావం తెలిపారు. అదేవిధంగా జడ్పీటిసి సుంకన్న, వెంకటనాయుడులు సైతం సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వీరు 42 రోజులు దీక్షలు చేశారని ఆ సమయంలో నేటి పాలకులు మీ హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తయిన తమ హామీలను పట్టించుకోలేదన్నారు. వీరికి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. వీరి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. అనంతరం ఏపి అంగన్ వాడీవర్కర్స్‌హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె. లలిత మాట్లాడుతూ తాము రాష్ట్రకమిటీ నాయకులతో కలిసి పలుమార్లు స్త్రీశిశుసంక్షేమశాఖమంత్రిని, కమీషనర్‌ను కలిశామని తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరామని అయినను తమ డిమాండ్లు పరిష్కారం కాలేదన్నారు. ఏపి అంగన్‌వాడీవర్కర్స్, హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత, జిల్లా అధ్యక్షురాలు చాందినీ, వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల అంగన్‌వాడీటీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోలుకోలేక వృద్ధురాలు మృతి



**వెల్దుర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం కోలుకోలేక 65 ఏళ్ల ఒక వృద్ధురాలు మరణించిన సంఘటన చోటు చేసుకుంది. వైద్యశాల సిబ్బంది తెలిపిన వివరాల మేరకు తనది వెల్దుర్తి అని తన పేరు నారాయణమ్మ అని చెపి ్పందన్నారు. ఈ నెల21న ఆరోగ్యం బాగా లేక కర్నూలు ప్రభుత్వఆసుపత్రిలో చేరిందన్నారు. కోలుకోలేక మరణించిందని తెలిపారు. ఈమె పూర్తి వివరాలు అడ్రస్ తెలుపలేదని ఫోటో గుర్తుపట్టిన వారు ఈమె బంధువులకు తెలిపి వెల్దుర్తి పోలీసులకు తెలియజేయాలన్నారు.

## లేగదూడుల పోషణపై రైతులకు అవగాహన అవసరం



**గోనెగండ్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** లేగదూడల పోషణపై రైతులకు అవగాహన ఎంతో అవసరం అని ఆదోని పశుసంవర్ధన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మందన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని వీరంపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్‌మిషన్ ఆధ్వర్యంలో లేగదూడుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. లేగదూడలను పెంచిన రైతులు తమ లేగదూడలతో కార్యక్రమానికి హజరయ్యారు. మంచిగా దూడలపోషణ చేసిన రైతులకు ప్రోత్సహకంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అలాగే దూడలను తీసుకువచ్చిన ప్రతి రైతుకు బహుమతులను అందజేశారు. అలాగే ఉచితంగా నట్టల నివారణ మందులను టానిక్స్, క్యారియర్ ్స అందజేశారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల పశువైద్యులు వెంకటేష్, నిర్మాలాదేవి, వీరేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి



**గోనెగండ్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** వేసవి సమీపిస్తుంది ఇక గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా స్థానిక అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి సూచించారు. ఆయన బుధవారం గోనె గండ్ల మేజర్ పంచాయతీ కార్యాలయంసందర్శించారు. గ్రామం లో ఇంటి, కొళాయి, దుఖానాల పన్నులు ఎలా వసూళ్లు అవుతున్నాయని కార్యదర్శి సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 28లోపు గ్రామాలలో వంద శాతం పన్నులు వసూళ్లు చేయాలని సిబ్బం దిని ఆదేశించారు. అరకొరగా మిగిలిన పెండింగ్ పన్నులను మార్చి 15లోపు పెనాల్టీతో వసూళ్లు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో స్వయంగా ఆదాయవనరులను పెంచుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడేవిధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఇప్పటికే అవగాహన సదస్సులు నిర్వహించి శిక్షణ ఇచ్చామని తెలిపారు. వచ్చేది వేసవికాలం కావడంతో గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీల పై ఉందన్నారు. మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్, శానిటరిఇన్స్‌ఫెక్టర్ మలాంగ్, సుభాన్, అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

– జిల్లానాయకులు యస్.బాబ్జి



**వెల్దుర్తి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షులు, ఏపి డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈనెల25 నుంచి చేపట్టనున్న జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జనసేన కార్యకర్తలు, పార్టీ పట్ల ఆకర్షితులైన వారందరు విజయవంతం చేయాలని జిల్లా జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కోఆర్డినేటర్ మెంబర్ నాయకల్లు బాబ్జి అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మండల జనసేన నాయకులు, సైనికులుకార్యకర్తలతో కలిసిసమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకల్లు బాబ్జి మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ రాజశేఖర్ పిలుపుమేరకు ఈ సమావేశం నిర్వహించామన్నారు. జనసేనపార్టీ సభ్యత్వం పొందాలంటే రూ.400 చెల్లించాలన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వంతో పాటు భీమా వస్తుందన్నారు. ఈ సభ్యత్వంతో ప్రమాదభీమా రూ.5లక్షలు, గాయపడితే వైద్యసేవలకై రూ.50వేలు వస్తాయన్నారు. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇదేనెలలో జనసేన పార్టీ ఆవిర్భావదినోత్సవం జరుపుకుంటున్నామని ఆ రోజున ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటుచేస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు, సైనికులు, కార్యకర్తలు సుధీర్, జాకీర్, బాష, షఫీ, అసర్, కళ్యాణ్, కళ్యాణ్, బాబు, బ్రహ్మం, బాలు, మధు, శేఖర్, మధు, ఆనంద్, సురేష్, రాజు, రమేష్, పుల్లగుమ్మి పరమేష్, యాదరాళ్ల మహేంద్ర, పుసులూరు మాణిక్యం, మనోహార్, రత్నపల్లి రమణ, బోయినపల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగ అరెస్టు..ఐదు మోటార్ సైకిళ్లు స్వాధీనం

నంద్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధిః



నంద్యాల జిల్లా ఎస్పీ అదేశాల మేరకు అడిషనల్ ఏఎస్పీ పర్య వేక్షణలో నంద్యాల త్రీటౌన్ సిఐ నేతృత్వంలోని పోలీస్ బృందం బుధవారం ఒక భారీ వాహన చోరీ ముఠా గుట్టురట్టు చేసింది. నిందితుడి వద్ద నుండి సుమారు రూ.1,80,000 విలువైన ఐదు మోటార్ సైకిళ్ళను సా ్వధీనం చేసుకున్నారు. నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం ఎస్పీవైరెడ్డి డిగ్రీ కళాశాల సమీపంలో అనుమానస్పందంగా తిరుగుతున్న మదర్‌వలి అనే వ్యక్తిని త్రీటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించారు. నిందితుడు విచారణలో తెలిపిన వివరాల ప్రకారం తాను చేసే పనిద్వారా వచ్చే ఆదాయం తమ విలాసాలకు (జల్సాలకు) సరిపోవడ లేదని సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారు. నిందితుడి నుంచి మొత్తం మోటార్ సైకిళ్ళను పోలీసులు రికవరీ చేశారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగలించినవి రెండు బైకులు. వీటి మొత్తం విలువ రూ.1,80,000ల ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితుడిని అరెస్టు చేసి సంబంధిత సెక్షన్ల కింద అరెస్టుచేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సమర్థవంతంగా పనిచేసి దొంగను పట్టుకున్న సిఐ మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## టీచర్ లింగమ్మ సేవలు విలువైనవి



**మంత్రాలయం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;** మండల పరిధిలోని పరమాన్ దొడ్డితాండ గ్రామ అంగన్‌వాడీ టీచర్ లింగమ్మ సేవలు విలువైనవని సీడీపీఓ రాజేశ్వరిదేవి అన్నారు. బుధవారం గ్రామంలో లింగమ్మ పదవీ విరమణ కార్యక్రమం నిర్వమించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ లింగమ్మ తన విధి నిర్వహణలో బాధ్యతగా పని చేసిందన్నారు. ఎప్పుడు కూడా ఉద్యోగంలో వివాదాలకు వెళ్లలేదన్నారు. బాలింతలు, గర్భిణీలు, పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం అందించినట్లు తెలిపారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం లింగమ్మను ఐసీడీఎస్ సిబ్బంది పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు సుమిత్రమ్మ, భాగ్యలక్ష్మిభాయి, అంగన్‌వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవర ఉత్సవాలు



**మంత్రాలయం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;** మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో గ్రామదేవర ఉత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. గ్రామ ప్రజలు, అమ్మవారి భక్తులు తరలివచ్చిన బంధువుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలను జరుపుకున్నారు. ఉదయం నుంచే మారెమ్మ, దేవమ్మల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, మహా మంగళహారతి పూజలు చేసి భక్తులు నైవేద్యాలు సమర్పించారు. కుంభాలు, కలశాలతో వెళ్లి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో భాగంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి, సర్పంచ్ రాఘవరెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిపోతున్న దొమతెర కర్రలు స్వాధీనం



**రుద్రవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః** రుద్రవరం ఆటవీ రేంజ్ పరిధిలోని యాదవాడ సమీపంలో అక్రమంగా దొమతెర కర్రలను తరలిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు రేంజర్ మర్తుజావలి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ యాదవాడ సమీపంలో అక్రమంగా వెదురు కర్రలను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఫారెస్టు అధికారులు దాడిచేశారన్నారు. ఇందులో భాగంగా ఆళ్లగడ్డకు చెందిన బైరి సిద్దయ్య అనే వ్యక్తి ఆటలో 500 దొమతెర కర్రలు తీసుకుని వెళ్తుండగా అతన్ని ఆదుపులోకి తీసుకున్నామన్నారు. అతనిపై ఫారెస్టు యాక్టు ప్రకారం కేసునమోదుచేసి ఆటోను రుద్రవరండిపోకు తరలించడం జరిగిందన్నారు. అటవీ నేరాలకు పాల్పడిన వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రేంజ్ అధికారి ముర్తుజావలి తెలిపారు. ఆలమూరు సెక్షన్ అఫీర్ మత్తుర్ బాష, బీట్ అఫీసర్ జేమ్స్‌పాల్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## 27న హుండి లెక్కింపు

**మహానంది, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః**



మహానందీశ్వరుని హుండి లెక్కింపు ఈనెల 27న నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలోని హుండిలను సేవకులు, భక్తుల ద్వారా లెక్కింపు చేస్తామన్నారు.

## పన్నులు చెల్లించి పంచాయితీ అభివృద్ధికి తోడ్పడండి



**రుద్రవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః** రుద్రవరం మేజర్ పంచాయితీలోని అయా కాలనీలకు చెందిన ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి పంచాయితీ అభివృద్ధికి తోడ్పడాలని ఇంచార్జీ ఈవో వడ్డె రామకృష్ణ కోరారు. బుధవారం ఆయన ఎస్సీ కాలనీలో పన్నుల వసూళ్ళ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటిపను ్నలు, కొళాయి పన్నులు ట్రేడ్ లైసెన్సు సకాలంలో చెల్లించి గ్రామ పంచాయితీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్నుల వసూళ్ళ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సునీల్‌కుమార్‌రెడ్డి కంప్యూటర్ అపరేటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ జోలికి వెళ్లితే జీవితాలు నాశనం



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః** విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లితే జీవితాలు నాశనం అవ్వడమే కాకుండా మీ కుటుంబాలు కూడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని ఈగల్ టీమ్ సభ్యుడు పేర్కొన్నారు. జిల్లా ఈగల్ టీమ్ కర్నూలులోని సిల్వర్ జూబ్లి ప్రభుత ్వ పురుషుల హాస్టల్‌లో డ్రగ్స్ వద్దు బ్రో అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిచింది. ఈగల్ టీమ్ సభ్యుడు ఏలిషా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే చెడు ప్రభావాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ యువత యొక్క మానసిక శారీరక ఆరోగ్యాన్ని దెబ ్బతీస్తాయని ఆయన హెచ్చరించారు. హాస్టల్ డిప్యూటీఅ వార్డన్, లెక్చరర్ ఎస్ జె రవి ప్రకాష్ మాట్లాడుతూ వ్యసనం తరచుగా సాధారణంగా ప్రారంభమై క్రమంగా విద్య, సామాజిక జీవితాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. ఈగల్ టీమ్ పోలీసులు విద్యార్థులను డ్రగ్స్ విక్రయాలు, వినియోగానికి సంబంధించిన ఏదైనా సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబరు 1972కి ఫోన్‌చేయాలని తెలిపారు. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించి రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ ఆంధ్రగా మార్చడానికి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో లెక్చరర్‌లు డా.వై రాజశేఖర్, డా.ఏ బంగారు బాబు, డా.డి మల్లయ్య, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పన్నుల చెల్లింపుకు ప్రత్యేక కౌంటర్లు

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః** పన్నుల చెల్లింపులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. అస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్సు రుసుంలు చెల్లింపునకు నగరంలో వివిధ ప్రాంతాల్లో ఆరు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దండిగేరి పెద్దపడఖాప 20, 21వ సచివాలయం, కెఎంసి పాత కార్యాలయం బి క్యాంపు, ఆరోర నగర్ 56, 57 సచివాలయం, గురు రాఘవేంద్రనగర్, రాజీవ్ గృహకల్ప 92, 93వ సచివాలయం కల్లూరు వార్డు కార్యాలయం 84, 85 సచివాలయం, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61వ సచివాలయాల్లో ప్రతిరోజు ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని వివరించారు. యూపిఐ ప్లాట్‌ఫాంల ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని సూచించారు. పన్నుదారులు సత్వరమే బకాయిలు చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక కౌంటర్లు, ఆన్‌లైన్ సేవాకేంద్రాల ద్వారా సౌకర్యవంతంగా పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సేవ్ పునర్విక..సక్సెస్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కనీసం వైద్య ఖర్చులు కూడా పెట్టుకోలేని పరిస్థితి. ఏకంగా రూ.16 కోట్ల ఇంజక్షన్‌ను కొనుగోలు చేయడం కష్టమైన పని. పాపం ఆ చిన్నారిని ఎలా బతికించుకోవాలో తల్లిదండ్రులకు అర్థం కావడం లేదు. సురేష్ దంపతులు పాపను బతికించుకోవడానికి ఎన్నో విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిని కలిసి సహాయం కోరారు. ఆమె పిఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ 50 లక్షలు సహాయం తెప్పించింది. మంత్రి టీజీ భరత్‌ను కలిసి సాయం చేయమని కోరగా.. ఆయన సాయం కోసం ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. అలాగే అమరావతికి వెళ్లి అధికారుల్ని కూడా కలిసి తమ బిడ్డను బతికించేందుకు సాయం చేయమని అడిగారు. అలాగే ఫండ్ రైజింగ్ కూడా చేశారు.. అలా కొంత డబ్బు వచ్చింది. పునర్వికకు వచ్చిన కష్టం గురించి తెలిసి తెలుగు రాష్ట్రాలకు చెందిన సోషల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్సర్లు చలించిపోయారు.. అందరూ కలిసి సేవ్ పునర్విక పేరుతో ఫండ్ కలెక్ట్ చేసేందుకు క్యాంపెయిన్ ప్రారంభించారు. సోషల్ మీడియాలో ప్రస్తుతం సేవ్ పునర్విక పేరుతో హ్యాష్‌ట్యాగ్ వైరల్ అవుతోంది. పశ్చిమగోదావరి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు జిల్లా, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో యువత సైకిల్ ర్యాలీలు చేశారు. పెద్దవాళ్ల నుంచి స్కూల్ పిల్లల వరకు అందరూ తమకు తోచిన విధంగా సాయం చేస్తున్నారు. ముఖ్యంగా స్కూల్ పిల్లలు పాకెట్ మనీ కింద దాచుకున్న డబ్బుల్ని తీసుకొచ్చి తమ వంతుగా సాయం చేస్తున్నారు. విజయవాడలో ఆటో డ్రైవర్లు కూడా తమకు తోచిన విధంగా సాయం అందించారు. పునర్విక కోసం ఫండ్ రైజ్ చేసేందుకు శ్రీను అనే యువకుడు సామర్ల కోట నుంచి 500 కిలోమీటర్ సైకిల్ యాత్ర చేపట్టాడు. కొందరు గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ఫండ్ రైజ్ చేస్తున్నారు. తన కూతురి ప్రాణాలు కాపాడేందుకు తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది చేస్తున్న ప్రయత్నాన్ని చూసి పునర్విక తండ్రి సురేష్ ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం పాప వైద్యానికి అవసరమైన డబ్బు దాతల నుంచి వచ్చిందని సురేష్ ప్రకటించారు. అయితే ఎంత డబ్బు వచ్చిందనే విషయంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. అందుకు కారణం ఏమిటంటే ప్రస్తుతానికి సుమారు 10 కోట్ల వరకు వచ్చిందన్నారు. దాతలు ఆసుపత్రికి జమ చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కాగా సేవ్ పునర్విక పేరుతో తప్పుడు వ్యక్తులు ఫండ్ రైజింగ్ చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. కావున సేవ్ పునర్విక ఫండ్ రైజింగ్ ను ఆపేయాలని తాను సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశానని వివరించారు. ఏది ఏమైనా తన పాప చికిత్స కోసం సహకరించిన అందరికీ ఆయన పాదాభివందనాలు తెలియజేశారు.

## లంచం..లంచం..లంచం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** జిల్లాలో జరిగిన ఏసీబీ దాడుల్లో ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులు అక్కడ పని చేస్తున్నట్లు గుర్తించడం జరిగింది. ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తులను కంప్యూటర్ ఆపరేటర్లుగా నియమించి నెలనెలా జీతాలు చెల్లిస్తున్నట్లు తెలిసినందున విచారణ జరిపి చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. హాజరు రిజిస్టర్ పాస్ పుస్తకాల పంపిణీ మీసేవ దరఖాస్తుల పరిష్కారాన్ని నిర్వహించడంలో రెవెన్యూ అధికారులు విఫలమైనట్లు సమాచారంగా ఉంది. కుల ధ్రువీకరణ పత్రాలు సైతం మ్యుటేషన్ పట్టాదార్ పాస్ పుస్తకాలు గారికి కూడా ముడుపులు తీసు కుంటూ పనులను నిర్వహిస్తున్నట్లు ఇటీవల జరిగిన కొన్నిసంఘటనలు రుజువు చేస్తున్నాయి. ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా విధులునిర్వహిస్తూ డిప్యూటీ తహసిల్దార్ పట్టుబడిన వైనం అందరికీ తెలిసిందే. దీని విషయంలో టిడిపి నాయకులు కార్యకర్తలు కూడా రెవెన్యూ కార్యాలయ కార్యాలయం లో నినాదాలు చేసుకుంటూ డిటిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఈ విషయంలో క్లారిటీ కావాలని ఎమ్మార్వో ను కూడా ఫోన్లో కూటమినేతలు సంప్రదించగా సమాధానాన్ని దాటవేసిన వైనం స్పష్టంగా కనిపించింది. ఇప్పటికైనా రెవెన్యూ కార్యాలయంలో జరిగే అవినీతిని అరికట్టి సామాన్య ప్రజలకు న్యాయం జరిగేవిధంగా ఉన్నతస్థాయి అధికారులు చూడాలని ప్రజలు కోరుతున్నారు

## ఎన్‌టిఆర్ బరోసా ఫించన్ పంపిణీ పై పర్యవేక్షణ అధికారులుగా నియామయం



**పగిడ్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల పరిధిలోని ఫించన్ దారులకు ఫిబ్రవరి నెల 28వతేదీన ఎన్‌టిఆర్ బరోసా ఫించన్ పంపిణీ పై పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీమతి ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ బుధవారం తెలిపారు. ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ ఈ.శివకుమార్ పగిడ్యాల గ్రామ సచివాలయం -3,కి ఎఈఓ -2,యర్రం మురళీమోహన్‌రెడ్డిని పాత ముచ్చుమర్రి గ్రామ సచివాలయం, కొత్త ముచ్చుమర్రి గ్రామ సచివాలయంకు, మండల వ్యవసాయ శాఖ అధికారి డి.మురళీధర్‌ను పగిడ్యాల గ్రామ సచివాలయం -1,పగిడ్యాల గ్రామ సచివాలయం -2కు, హౌసింగ్ ఎఈ జి.అనిల్‌కుమార్‌ను నెహ్రూనగర్ గ్రామ సచివాలయం -1, నెహ్రూనగర్ గ్రామ సచివాలయం -2కు ఏఈ పిఆర్ ఎస్.జావీద్‌భాషను లక్ష్మాపురం గ్రామ సచివాలయం -1, లక్ష్మాపురం గ్రామ సచివాలయం -2కు ఏపిఓ బి.మద్దిలేటిని లక్ష్మాపురం గ్రామ సచివాలయం -3కి ఫించన్ పంపిణీని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ తెలిపారు.

## కసాపురం ఆంజనేయస్వామి గర్భగుడిలో మరమ్మతులు



**మద్దికెర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరకు 5 కి.మీ. దూరంలో వెలిసిన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం గర్భగుడిలో మరమ్మతు పనులు జరుగుతున్నాయని దేవస్థాన ఈఓ విజయరామరాజు బుధవారం తెలిపారు. ఈనెల 28వ తేదీన ఉదయం వరకు స్వామివారి నిజ స్వరూపం కనబడుతుందని, మార్చి 1వ తేదీ నుంచి మూడు నెలలపాటు గుడిలో మరమ్మతులు జరుగుతాయన్నారు. తర్వాత భక్తాదులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పిస్తామని, అంతవరకు స్వామివారి ఆలయంలో బాలాంజనేయస్వామి వారిని దర్శించుకోవడానికి భక్తాదులకు ఏర్పాటు చేస్తామన్నారు.

## 'ఉద్యమి' సరికొత్త సంచలనం

– నాగబాబుని కలిసిన అజిత్‌రెడ్డి



**అవుకు రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః** జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబుని అవుకు మండలం జనసేన నాయకులు అజిత్‌రెడ్డి కలిశారు. ఈసందర్భంగా నాగబాబు ఉద్యమి కార్యక్రమాలు విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే జనసేనాని పవన్ కళ్యాణ్ కార్యకర్తల నుంచే నాయకుల్ని ఎంపికచేసేలా జనసేన పార్టీ రాజకీయ వ్యూహాన్ని రచించారు అన్నారు. అయితే ఇప్పుడా క్రియాశీల కార్యకర్త పేరుని 'ఉద్యమి'గా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మార్చారు. సభ్యత్వ నమోదు కింద చెల్లించాల్సిన రుసుముని కూడ రూ.500 నుంచి రూ.400ల తగ్గిస్తు నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. అలాగే అవుకు పట్టణంలో పలు విషయాలపై చర్చించారు.

## రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

– మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి



**మంత్రాలయం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ రమాదేవి అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించాలన్నారు. కార్డుదారులతో తప్పకుండా ఈకేవైసీ చేయించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆర్ఐ జనార్ధన్‌రావు, ఆయా గ్రామాల వీఆర్వోలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం...

– బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి – డాక్టర్ ఆర్.విజయభాస్కర్



**దేవనకొండ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;** బాల్యవివాహాలను జరపడం చట్టరీత్యా నేరమని దేవనకొండ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ ఆర్.విజయభాస్కర్ అన్నారు. బుధవారం స్థానిక ఆసుపత్రిలో ప్రభాతవార్తతో మాట్లాడారు. బాల్యవివాహాలు చేయడంలో కర్నూలు జిల్లాలోనే దేవనకొండ మండలం రెండో స్థానంలో ఉందన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు మండలంలోని అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. మైనర్ బాలుర, బాలికలతో వివాహాలు జరుపుతున్నారని, ఇటువంటి వివాహాలు చేయడం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయన్నారు. మైనర్ బాలికలకు వివాహాలు అయితే మానసికంగా, శారీరకంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయవచ్చన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లోని ప్రజలకు ఎప్పటికప్పుడు బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు.

# భక్తుల పాలిట కల్పతరువు.. శ్రీ బసవేశ్వరుడు..

– నేడు జంపాపురంలో బసవేశ్వర జాతర



**జంపాపురం(కోసిగి), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** భక్తుల పాలిట కల్పతరువుగా...తమ ఇష్ట ఇలవేల్పుగా కొలిచే జంపాపురం బసవేశ్వరుడు (నంది) దిన దిన ప్రవర్థమానంగా వెలుగొందుతూ నిత్యం పూజలందుకుంటున్నాడు. ప్రతి ఏటా ఫాల్గుణ మాసం శుద్ధ ఏకాదశినాడు ఈ స్వామికి రథోత్సవం నిర్వహిస్తారు. ఇందులో భాగంగానే గురువారం సాయంత్రం జంపాపురంలో బసవేశ్వర రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ స్వామికి ప్రత్యేక చరిత్ర ఉన్నట్లు గ్రామ పెద్దలు, పూర్వీకులు చెప్పుకుంటున్నారు.. పూర్వం తమలా పాకులకు నిలయమైన రాంపురం తోటల్లో ఆకులు (తాంబుళం) విపరీతంగా పండేవి. అయితే ఆకులను నందీశ్వరుడు ప్రతి రోజు రాత్రి వేళ ఇష్టంగా మేస్తుండటంతో ఆకులు పండించే రైతులు ఆందోళన చెందారు. అలాగే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తమ ఆకులను దొంగతనంచేస్తూ పోతున్నారని గమనించిన రైతులు గ్రామస్థులతో చర్చలు జరిపి ఓ రాత్రి వేళ కాపు కాచారు. యధావిదిగా బసవేశ్వరుడు ఆకుల మేసేందుకు అర్ధరాత్రి వేళ తోటలో ప్రవేశించాడు. కాపు కాచిన రైతులు, ప్రజలు తోటలోనుండి వస్తున్న శబ్దాన్ని గ్రహించి చూడగా ఎద్దు(నంది) ఇష్టానుసారంగా మేత మేయడం గమనించారు. వెంటనే దానిపై దాడి చేసేందుకు ప్రజలు ప్రయత్నించగా తప్పించుకుని పరుగెత్తింది. ప్రజలు, రైతులు కూడా ఆ నందిని వెంబడించారు. కాగా ఆ నంది పరుగెత్తే సమయంలో ఒక పెద్ద వాగు(వంక) అడ్డం రాగా ఆ నంది ఆ ప్రాంతం నుండి జంపాపురం గ్రామంలోకి ఒక్క దూకున దూకి శిలగా మారినట్లు కథలుగా చెప్పుకుంటున్నారు. అప్పటి నుండి రైతులు పండించిన ఆకుల తోటలు రాలిపోవడం, వాడిపోవడం జరుగుతుండటంతో విషయాన్ని గ్రహించిన కొంత మంది పెద్దలు శిలగా మారిన బసవేశ్వరుడికి ఆకులతో పూజలు చేస్తూ నైవేద్యంసమర్పించి తమ తప్పును మన్నించమని కోరడంతో అప్పటి నుండి నేటి వరకు రైతులకు ఆకుల పంట మంచి దిగుబడి వచ్చి ప్రజల కష్టాలు తొలిగాయి. దీంతో ప్రతి ఏడాది జంపాపురం గ్రామంలో బసవేశ్వరుడికి రథోత్సవాన్ని జరపడం ఆనవాయితీగామారింది.



గ్రామం లో వెలసిన బసవేశ్వరస్వామికి గుర్తుగా భక్తితో దాదాపు 90శాతం మంది ప్రజలకు 'బసవ" అనే పేర్లు ఉండటం విశేషం. రథోత్సవానికి ముందుగా రాంపురం నుండి ఆకులు పల్లకిలో వచ్చిన తరువాతనే రథం కదిలిస్తారు. మండలంలో కోసిగి ఎల్లమ్మ జాతర తరువాత అంతటి ప్రాముఖ్యాన్ని ఈ జాతర సంతరించుకుంది. ఆదోని డివిజన్ పరిధిలో నందికి గుడి కట్టడం ఇక్కడి ప్రత్యేకత. నంద్యాల జిల్లా యాగంటిలో బసవేశ్వరుడికి పెద్ద ఆలయం కట్టినట్లగానే ఈ జంపాపురం గ్రామంలో బసవేశ్వరుడికి కూడా గుడి కట్టించారు.. ఈ ఉత్సవాలను మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో పాటు పక్క మండలాల ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకుంటారు. ఈ రథోత్సవంకు వివిధ రాజకీయ, రాజకీయేతర నాయకులు, తదితర ప్రముఖులు హాజరవుతారు... గ్రామంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అందరు కలసి ప్రత్యేక సౌకర్యాలు కల్పించారు. అంతేకాక ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామంలో సిఐ మంజునాథ్ నేతృత్వంలో ఎస్ఐ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు.. ఆ ఊరిలో అందరికి పేర్లు ఒక్కటే:- కోసిగి మండలంలోని జంపాపురం గ్రామంలో వెలసిన శ్రీ బసవేశ్వర స్వామికి గుర్తుగా గ్రామస్తులు భక్తి శ్రద్దలతో ఇంటికొక్కరు చొప్పున ప్రతి ఇంట్లో 'బసవ' అనే పేరు వచ్చేలా అందరు పేర్లను పెట్టుకోవడం విశేషం.. ఉదాహరణకు బసవరాజు, బసవప్ప, బసప్ప, బసిరెడ్డి, బసవేశ్వర, బసమ్మ, బసవస్వామి, ఇలా ప్రతి ఇంట్లో ఒకరికి తప్పనిసరిగా బసవ అనే పేరు పెట్టుకుంటున్నారు.. ఇలా గ్రామంలో అందరి పేర్లు ఒకేలా ఉండడంతో వారిని తమ ఇంటి పేరుతోనో లేక ముద్దుపేరుతో పిలుచుకుంటున్నారు.. ఈ రకంగా అందరికి ఒకే పేరు ఉండడంతో వ్యక్తులను గుర్తు పట్టడం కష్టంగా మారిందని చెప్పవచ్చు..



## శాలివాహన కురువృద్ధునికి ఘన నివాళులు



**బనగానపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** శాలివాహన కురువృద్ధుడు స్వర్గీయ ఐలాపురం వెంకయ్య కు బనగానపల్లె శాలివాహన సంఘ సభ్యులు బుధవారం ఘనంగానివాళులార్పించారు. ఐలాపురం వెంకయ్య 1930లో జన్మించి ఈనెల 15వ తేదీ 2026 స్వర్గస్తులు అయ్యారు. ఈయన 96 సంవత్సరాలు జీవించిన శాలివాహన కురవృదుడు అయినటువంటి పెద్దలు ఐలాపురం వెంకయ్య అని సంఘస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా వారు సామాజిక సేవకుడు వెంకయ్య కూలీ పనులు చేసుకుంటున్న సాధారణ కుటుంబం నుండి వచ్చి విజయవాడ నగరంలో ఆనాడు వ్యాపార రంగం మొదలుపెట్టి హోటల్ వ్యాపారం తో అంచెలంచంచలుగా ఎదగడం జరిగింది ఒకవైపు తన శాలివాహన సామాజిక వర్గానికి అండగా ఉంటూనే బీసీ నేతగా వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, సంక్షేమం కోసం, జీవితాంతం కృషి చేసిన మహోన్నత వ్యక్తి పెద్దలు ఐలాపురం వెంకయ్య అని నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రెండుసార్లు ఎమ్మెల్సీగా చేయడం జరిగింది . అదేవిధంగా ఒకసారి ఎమ్మెల్యే టికెట్ రావడంతో పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం జరిగింది.కుమ్మరులు ఆర్థికంగా నిలదక్కోవాలని దృఢమైన సంకల్పంతో నాడు ప్రభుత్వంతో మాట్లాడి బీసీ కార్పొరేషన్ ద్వారా లోన్స్ ఇచ్చే విదంగా కార్యాచరణ ప్రారంభించడం జరిగింది.అలాంటి మన శాలివాహన సంఘకర్త సామాజికవేత్త ను కోల్పోవడం మనకు తీరని లోటుగా అభివర్ణిస్తూ ఆ మహనీయునికి బనగానపల్లె నియోజకవర్గం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సురేష్ పాతపాడు మహేష్ శివరాం నాగరాజు శివరామకృష్ణ వెంకటసుబ్బయ్య సొంగల శంకర్ శ్రీను నాగేంద్ర నాగమయ్య అన్నవరం సూరి పాతపాడు సాయి రాజి లక్ష్మి బాగ్య రాజశేఖర్ సాయి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడాలని ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి పిలుపు



**కర్నూలు, అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఐ.ఎన్.సి. కు అనుబంధంగా పనిచేస్తున్న కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం ఏర్పాటుకు సంబంధించి ఆశావహుల నుండి దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, పత్తికొండ నియోజకవర్గ కోఆర్డినేటర్, న్యాయవాది క్రాంతి నాయుడు బోయ తెలిపారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు మరియు వై.ఎస్. షర్మిల ఆదేశాల మేరకు మార్చి 10వ తేదీలోగా జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని యువకులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు, సామాజిక సేవకులు మరియు ప్రజా సమస్యలపై పోరాడాలని ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీలో చేరి కార్యవర్గంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. జిల్లా కాంగ్రెస్ కమిటీతో పాటు మహిళా కాంగ్రెస్, డాక్టర్ సెల్, లీగల్ సెల్, కల్చరల్ సెల్, మీడియా ప్యానెలిస్ట్, సోషల్ మీడియా, లా అండ్ లీగల్, అనార్గనైజ్డ్ ఇలా అన్ని విభాగాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేరుగా సమర్పించవచ్చని క్రాంతి నాయుడు బోయ ఒక ప్రకటనలో తెలిపారు.

## శభాష్..కోసిగి సిఐ మంజునాథ్..

**: ఆనవాళ్లు లేని హత్య కేసును ఛేదించిన సిఐ.. : హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదీ శిక్ష..**

**: సిఐను ప్రశాంసించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..**



**కోసిగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఒక్క ఆనవాళ్లు లేకుండా మహిళా హత్య గావింపబడింది..తన కూతురు కనిపించడం లేదని తల్లిదండ్రుల ఆవేదన.. పోలీసులను ఆశ్రయించారు.. పోలీసులు మహిళా అదృశ్యం కేసు కట్టారు.. అప్పుడే సిఐగా మంజునాథ్ బాధ్యతలను తీసుకునా న్డు.. కేసుకు సంబందించిన పూర్వపరాలను పరిశీలించాడు.. దీంతో దర్యాప్తు మొదలు పెట్టి పట్టువిడువని విక్రమార్కుడిలా అన్వేషణ ప్రారంబం చేపట్టాడు..తన సిబ్బందితో కలసి పూర్తిగా లోతులోకి వెళ్లి దర్యాప్తు చేసి అదృశ్యం అని కేసు నమోదు చేసిన మహిళ హత్యకు గురైనట్లు తెలుసుకుని ఎట్టికేలకు నిందితుడిని పట్టుకుని కోర్టులో హాజరు పరిచి దర్యాప్తు చేపట్టిన అన్ని రుజువులు నిజం కావడంతో న్యాయమూర్తి హత్య చేసిన వ్యక్తికి రెండు రోజుల క్రితం జీవితకాల ఖైది శిక్ష వేసింది.. ఇందుకు కారణమైన సిఐ మంజునాథ్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం తన కార్యాలయంలో అభినందించి ప్రశాంస పత్రం అందించారు..ఇక వివరాలను తెలుసుకుందాం.. కోసిగి సిఐ మంజునాథ్ ఎమ్మిగనూరు సిఐగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో గోనెగండ్ల మండలం బి.అగ్రహారం గ్రామానికి చెందిన దేవదాసు, బైలుప్పల గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళగా వివాహేతర సంబందం కొనసాగిస్తూ ఉండేవాడు..కాగా లక్ష్మిపై దేవదాసుకు అనుమానం కలిగి ఇద్దరి మద్య గొడవలు జరుగుతూ ఉండేవి.. ఈ క్రమంలో ఒక రోజు అనగా 2021 జూన్ నెలల గుంతకల్లు చర్కికి వెళ్లుదామని తన మోటర్ బైక్‌పై ఎక్కించుకుని వెళ్లి కసాపురం గ్రామ సమీపంలోని ఒక పొలంలో ఆమె గొంతు నులిమి హత్య చేసాడు.. అంతేకాక తన బైక్‌లోని పెట్రోల్‌తో గుర్తు పట్టకుండా ఎలాంటి ఆనవాళ్లు లేకుండా కాల్చి బూడిద చేసి ఆమెపై ఉన్న బంగారం, వెండి ఆభరణాలు తీసుకుని ఉడాయించాడు..అయితే లక్ష్మి తల్లిదండ్రు తన కుమార్తె కనిపించడం లేదని చేసిన ఫిర్యాదును స్వీకరించిన సిఐ మంజునాథ్ దర్యాప్తు చేపట్టి దేవదాసుపై అనుమానం వ్యక్తం చేసి అదుపులోకి తీసుకుని తనదైన శైలిలో విచారించడం జరిగింది..జరిగిన విషయాన్ని తెలిపి తాను కసాపురం వద్ద చంపి కాల్చివేసినట్లు వాంగ్మూలం ఇవ్వడం జరిగింది.. దీంతో సిఐ మంజునాథ్ నేతృత్వంలో పోలీసులు హత్య స్థలం చేరుకుని మృతురాలి పుర్రె, ఇతర శరీర భాగాల ఎముకలను గుర్తించి సాంకేతిక ఆధారాల ద్వారా వాటిని డిఎన్ఎకు పంపించి అవి మృతురాలు లక్ష్మివేనని గుర్తించారు.. అంతేకాక ముద్దాయి దేవదాసు ఫోన్ డేటాను కూడా విశ్లేషించి అన్ని రకాల ఆధారాలను కోర్టుకు సమర్పించడంతో ముద్దాయి దేవదాసును అరెస్ట్ చేసి చార్జ్‌షీట్ వేయడం జరిగింది..దీంతో రెండు రోజుల క్రితం ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి సుధా కేసును విచారించి ముద్దాయిపై నేరం రుజువైనందున ముద్దాయి దేవదాసుకు జీవిత ఖైదు శిక్షను విధించడమైనది..ఈ కేసులో దర్యాప్తు అధికారి అయిన కోసిగి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి.ఎ. మంజునాథ్ కేసును పక్కగా దర్యాప్తు చేసి ముద్దాయికి జీవిత ఖైదు పడేలా చేసినందుకు కోసిగి సిఐ మంజు నాథ్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటీల్ ప్రశాంస పత్రం అందించి ప్రత్యేకంగా అభినందించారు..

## 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు



**పగిడ్యాల, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో 6వ తరగతిలో చేరేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 2026 - 2027 విద్యాసంవత్సరానికి విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు. ఈ నెల 23వతేదీ నుండి మార్చి 31వ తేదీవరకు విద్యార్థినీ విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రస్తుతం 5వతరగతి చదువుతూ ఉండాలనీ 6వతరగతిలో 100సీట్లు ఉన్నాయన్నారు. ఏప్రిల్ 12వతేదీ పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో ప్రవేశపరీక్ష ఉంటుందనీ పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఏప్రిల్ 27వతేదీన విద్యార్థుల మెరిట్ లీస్టును విడుదల చేస్తామన్నారు. ఈ సదవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలనీ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

## డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పోస్ట్ ధరఖాస్తు

**కర్నూలు లీగల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాల నుండి డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ పోస్ట్ 1 కొరకు న్యాయ వాదులు దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. లీలా వెంకట శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలమేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్ధి సూచనలతో ఈ ప్రకటన చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పోస్ట్ కు క్రిమినల్ లా ప్రాక్టీస్ లో 7 సంవత్సరాలు, సెషన్స్ కేసులు చేయడంలో అనుభవం కలిగిన న్యాయవాదులు అర్హులని చెప్పారు. అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మార్చి 10 సాయంత్రం 500లోగా డీఎల్ఎస్ కార్యాలయానికి పంపాలని సూచించారు.

## నేడు పట్టాభిరామ విగ్రహా ప్రతిష్ట



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోర్‌మాన్‌పల్లి గ్రామ సమీపంలో ఉన్న గుండం ఆంజనేయస్వామి దేవాలయం వద్ద కొత్తగా నిర్మించిన పట్టాబి రామ రామాలయంలో ప్రతిష్ట కార్యక్రమాలు నేటి నుండి ప్రారంభమై 1వ తేది వేదమత్రోచ్చరణల మధ్య సీతారాముల విగ్రహా ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 27 నుంచి మూడు రోజుల పాటు సీతారాముని విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు సీనిరయర్ పురోహితులు జానకిరామ్ శర్మ ఆద్వర్యంలో గణపతిపూజ, యాగశాల ప్రవేశం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. విగ్రహాప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా చెక్కభజన, కోలాటంతో పాటు భజన పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పేరుసోముల విష్ణుకంటి క్షేత్ర పీఠాధిపతి శ్రీనివాసచారి తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## 2020 బ్యాచ్ ఎంబిబిఎస్ విద్యార్థుల రక్తదానం



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** కర్నూలులోని కర్నూల్ మెడికల్ కాలేజీలో 2020 బ్యాచ్ ఎంబిబిఎస్ విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 2020లో ఎంబిబిఎస్ అడ్మిషన్ పొంది వైద్య విద్యను పూర్తి చేసి త్వరలో మెడిసిన్ పట్టా పొందనున్న సందర్భంగా ఈ శిబిరం ఏర్పాటు చేయడం సంతోషదాయకమని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మరియు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ అన్నారు. బుధవారం ఆమె శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు వైద్యంతోనే కాకుండా రక్తదానం ద్వారా కూడా ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ప్రతి వైద్య విద్యార్థి ఇలాంటి సేవా సంప్రదాయాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరాన్ని 2026 ఔట్‌గోయింగ్ బ్యాచ్-26" పేరుతో త్వరలో నిర్వహించనున్న గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి అనుసంధానంగా నిర్వహించారు. కార్యక్రమానికి జీజీహెచ్ గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా. షెహనాజ్, పేథాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. శైల, 2020 బ్యాచ్ సీఆర్ డా. అభిషేక్‌తో పాటు అఖిల్, శిరీష, స్వర్ణలత, ప్రవల్లిక, హరినాథ్, జైషన్, బాలు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం డైరెక్టర్‌కు సన్మానం



**పత్తికొండ,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం పాలక మండలిలో డైరెక్టర్ పదవి దక్కించుకున్న ఉప్పర్ లక్ష్మిదేవిని టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీలో దాదాపు 30ఏళ్ళుగా పని చేస్తు పార్టీకి చేసిన సేవలను గుర్తించి కర్నూలు జిల్లా కౌతాళ మండలం ఉరుకుంద ఈరన్న స్వామి దేవాదాయ కమిటీలో డైరెక్టర్ గా నియమితులు కావడంతో బుధవారం పత్తికొండ టిడిపి కార్యాలయంలో టిడిపి జిల్లా ఉపాధ్యాక్షుడు కుమార్ రెడ్డి ఆమెను ఘనంగ సన్మానించారు. సీమెంట్ రవి, టిడిపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల పోష్టులకు ఇంటర్వ్యూలు



**పత్తికొండ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** పత్తికొండ రెవిన్యూ డివిజన్ పరిధిలోని పత్తికొండ, ఆస్పరి, వెల్దుర్తి ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఆయాల పోష్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం ఆర్డీఓ భరత్‌నాయక్, పీడీవిజయ, డిప్యూటి డిఎంహెచ్ఓ రఘురాంరెడ్డి, సిడిపిఓ నరసమ్మ ఇంటర్వ్యూలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఇంటర్వ్యూలు చేశారు.అంగన్వాడీ కేంద్రాలలో విధివిధానాలు గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం గురించి వారు ఇంటర్వ్యూలో ప్రశ్నించినట్లు తెలిసింది. ఎంపికైన వారికి త్వరలో అనుమతి ప్రకారం ఉద్యోగ చేసుకోవలసి ఉంటుందని వారు తెలిపారు. ఐదు మంది సభ్యులు పాల్గొన్నారు. ఆస్పరి ప్రాజెక్టు అధికారి మద్దమ్మ, పత్తికొండ ప్రాజెక్టు అధికారి లలిత, పాల్గొన్నారు.

## రైన్ బో ఎడ్యుటెక్ ఈఈఎల్ఎల్‌లో స్కాలర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**నందికొట్కూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** పట్టణంలో రైన బో ఎడ్యుటెక్ ఈఈఎల్ఎల్ ఇంగ్లీష్ లెర్నింగ్ వారు నిర్వహించిన స్కూల్ లెవెల్ స్పెల్ బీ ప్రోగ్రామ్ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు కళాశాల కరస్పాండెంట్ కాళ్ళూరి శివ ప్రసాద్ తెలిపారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో అశ్విన్ సాయి, అయేషా, బి.అయేషా,న్యూజాత బహుమతులు సాధించారు. విజేతలుగా నిలిచిన వారు మార్చి 1వ తేదీ అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## అంగన్వాడిల సమస్యలు పరిష్కారించాలని పీడి కి వినతి పత్రం



**పత్తికొండ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీల సమస్యలను పరిష్కారించాలని కోరుతు ఏపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ మరియు ఏఐటియూసీ ఆధ్వర్యంలో ప్రాజెక్టు డైరెక్టర్ విజయ కు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీల ఈ నెల 23 నుండి 27 వరకు వివిధ రూపాలలో రిలే దీక్షలు చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న 1810 మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా మార్చాలని, గ్రాట్యూటి అమలు చేయాలని పలు సమస్యలను పరిష్కారించాలని కోరుతున్న ప్రభుత్వం స్పంధించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పంధించి వెంటనే అంగన్వాడీల న్యాయ సమ్మతమైన డిమాండ్లను పరిష్కారించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటి కార్యదర్శి ఎన్.కృష్ణయ్య, ఏఐటియూసి తాలుకా అధ్యక్ష కార్యదర్శిలు జి.నెట్టే కంఠయ్య, రంగన్న, తిరుపతమ్మ, సుగుణమ్మ,ఉమామహేశ్వరీ, వేదవితి, రామలక్ష్మి పాల్గొన్నారు.

## మిద్దెకూలి మృతి చెందిన లక్ష్మిదేవమ్మ కుటుంబానికి ఎంపి. ఆర్థిక సహాయం



**నందికొట్కూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో ఈ నెల 24వ తేదీన మట్టిమిద్దె కూలీ మృతి చెందిన గ్రంధి లక్ష్మిదేవమ్మ అంత్యక్రియల నిమిత్తం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బుధవారం ఎం.పి. పంపిన ఆర్థిక సహాయన్ని మాజీ జడ్పీటిసి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు మృతురాలి ఇంటికి వెళ్ళి పార్థీవదేహాన్ని సంధర్శించి ఘనంగా నివాళీలు అర్పించి కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు. గుణశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ శివన్న పాల్గొన్నారు,

## జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సి.ఐ.

**ఆలూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** సర్కిల్ పరిధిలో నేరాలు నియంత్రించడం, అలాగే ఛోరీకి గురైన సొత్తును రికవరీ చేయడం, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ నియంత్రణలో చర్యలు, క్రైమ్ రేట్‌ను తగ్గించడంలో విశేషంగా కృషి చేస్తున్న ఆలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి శంకర్‌రెడ్డికి, ఎస్సై మన్మథ విజయ్ లకు ఉత్తమ అవార్డు దక్కింది. బుధవారం కర్నూలులో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా వారు ఉత్తమ అవార్డులనను అందుకున్నారు.





## వంకపై అక్రమంగా ఏర్పాటు చేసిన బంకులను తొలగించాలని వినతి



**హొళగుంద, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలోని ముస్లీం మైనార్టీల శ్మశాన వాటికకు ఉత్తర దిశన ఉన్న వంకపై కొందరు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బంకులను తొలగించాలని ముస్లీం మైనార్టీలు బుధవారం పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్‌గౌడ్‌ను కోరారు. ఈమేరకు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ గ్రామంలోని సల్ఫియా మసీదు (బస్టాండు మసీదు) వెనుక భాగంలో ఉన్న మైనార్టీ యొక్క శ్మశాన వాటికకు ఉత్తర దిశన ఉన్న వర్షపు నీరు పారే వంకపై పంచాయతీకి చెందిన బంకులు, ప్రైవేట్ బంకుల వ్యక్తులు వారి హద్దులు దాటి వంకపై పూర్తిగా కబ్జా చేసి ఈ వంకపై శాశ్వత మరియు తాత్కాలిక అక్రమ కట్టడాలు చేయడం జరిగిందన్నారు. ఇలా వంకపై అక్రమ కటట్డఆలు చేయడం వల్ల ఈ వంక చెత్తా చెదారంతో, జంతు కళేబారాలతో పేరుకుపోయిందన్నారు. దీంతో ముస్లీం, మైనార్టీలు నమాజ్ చేసే సమయంలో చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ వంకలో బ్లాక్ ఏర్పడి వర్షపునీరు మైనార్టీ యొక్క శ్మశాన వాటికలో చేరడం వల్ల చ్చిన చెరువును తలపిస్తోందన్నారు. వెంటనే అక్రమంగా వంకపై వేసిన బంకులను తొలగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హొళగుంద జమీయతే అహలే హదీస అధ్యక్షులు సాదిక్, ఉపాధ్యక్షులు వలి, అబ్దుల్‌సుభాన్, మసీదు కమిటీ సభ్యులు అమీన్, టీడీపీ మండల మైనార్టీ అధ్యక్షుడు మోయిన్, మాషా అల్లా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మహబూబ్‌బాషా, తన్వీర్, షబ్బీర్, జిక్రియ, లతీఫ్, వలిబాషా, తాహెర్, ముజమ్మిల్ , ముస్లీం, మైనార్టీలు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాన్ని మార్చాలని వినతి



**ఆదోని టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీ అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైయినేజీలు కొత్తగా వేయించడం జరుగుతోందని కౌన్సిలర్ లలితమ్మ తెలిపారు. అయితే ప్రధాన డ్రైనేజీలు వేయడానికి అడ్డంకిగా ఉన్న 121-130 విద్యుత్ స్తంభం డ్రైనేజీ మధ్యలో ఉండి డ్రైనేజీ వేయడానికి రావడం లేదని తెలిపారు. ఈ స్తంభం అడ్డకంగా ఉన్న కారణంగా దాదాపు నెల రోజుల నుంచి డ్రైనేజీ పనులు ఆగిపోయాయని, వెంటనే ఆ విద్యుత్ స్తంభాన్ని మార్చాలని విద్యుత్‌శాఖ ఏఈని కలిసి కోరడం జరిగిందని, అయినా ఫలితం లేదన్నారు. బుధవారం ఆదోని సబ్ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేశామని ఆమె తెలిపారు. డీఈ వెంటనే స్పందించి అధికారులకు స్తంభాన్ని వెంటనే మార్చాలని ఆదేశించారన్నారు. వెంటనే స్పందించిన డీఈకి కౌన్సిలర్ లలితమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## బాధితా కుటుంబానికి జనసేన పార్టీ నాయకుల సాయం



**దేవనకొండ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొంలోని సంత మార్కెట్‌లో నివసిస్తున్న ఒంటరి మహిళ కుంటి లక్ష్మి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు, ఆలూరుమార్కెట్ యార్డు డైరెక్టర్ బి.సరోజమ్మ, జనసేన నాయకులు ఎ.ఉచ్చీరప్ప, బభసల రామాంజనేయులు, వడ్డే గోవిందు, వడ్డే తేజ, బాలు, బ్రహ్మానంద తదితరులు బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుంటి లక్ష్మి పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాధితా కుటుంబ సభ్యులకు తమవంతుగా రూ.5 వేలు సాయం అందించారు.

## అన్ని జిల్లాల వైద్యాధికారులకు వినతిపత్రం



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు అన్ని జిల్లాల వైద్యాధికారులకు వినతిపత్రంఅందజేసిన యూపీఎస్సీ ఉద్యోగులు కర్నూలు జిల్లాలో కూడా అన్ని యూపీఎస్సీలో డాక్టర్లకు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కర్నూలు జిల్లా లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డాక్టర్లకి వినతి పత్రం అందజేశారు మెరీడియన్ ఫంక్షన్ హాల్ ఉద్యోగులు పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర నాయకుల పిలుపుమేరకు యూపీఎస్సీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల వైద్యాధికారులకు వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియమితులై విధులు నిర్వహిస్తున్నప్పటికీ, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సెలవులు, పని వేళలు, మానవ వనరుల విధానాలు అమలు కాక తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చడంలో తాము ఎల్లప్పుడూ ముందువరుసలో ఉండి ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మాదిరిగా నిర్వహించి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు పని సమయాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని తక్షణమే సరిచేసి, అందరికీ సమానంగా జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని యూపీఎస్సీ ఉద్యోగులు జిల్లా వైద్యాధికారులను కోరారు.

### డాక్యుమెంట్లు పోయినవి

కర్నూలు జిల్లా దేవనకొండ మండలం బేతపల్లి గ్రామానికి చెందిన బోయ దస్తగిరమ్మ భర్త బోయ క్రిష్ణలకు చెందిన ఆస్థి పత్రాలను పాగొట్టుకున్న విషయం తెలుపుట గురించి. నాకు కోడుమూరు గ్రామ సర్వే నెం.39-3 పరిధిలో 0.03/4 సెంట్ల విస్తీర్ణంలో గల స్థల ఆస్థులను కలిగి ఉన్నాను. ఈ ఆస్థికి సంబంధించిన డాక్యూమెంట్ నెం. 1799 (04.05.2013). నేను కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ఇంటి నెంబర్ 18.194.4ఎ లక్ష్మీనగర్‌లో నివాసం ఉంటున్నాను. నా స్వంత పనుల మీద నా ఆస్థికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టేషన్ దస్తావేజు పత్రాలతో పాటు మరియు కొన్ని ఇతర పత్రాలతో బ్యాగ్‌లో పెట్టుకొని ఈదులదేవర బండ నుంచి బేతపల్లి గ్రామానికి ఆటోలో బయల్దేరాను. అయితే గ్రామానికి ఆటో నుంచి దిగగానే నాకు చెందిన బ్యాగ్‌ను పొగొట్టుకున్నాను. నేను పొగొట్టుకున్న బ్యాగ్‌తో పాటు నా ఆస్థి ఒరిజినల్ పత్రాల కోసం చుట్టుపక్కల ప్రాంతాలల్లో వెతికాను. ఈ విషయంను తాను దేవనకొండ పోలీస్ స్టేషన్‌లోని ఎస్.హెచ్.వోకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ పక్రటనను చూసిన తరువాత నాకు చెందిన దస్తావేజు పత్రాలను ఎవరికైనా దొరికి ఉంటే వాటిని నాకు అందించగలరని కోరుతున్నాను.

బోయ కృష్ణ సెల్ నెంబర్ 6302245970 కోడుమూరు

# జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చినవారే పార్టీ సభ్యత్వం..!

**: జనసేన పార్టీ ఇంచార్జి మల్లప్ప.**

**ఆదోని ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

ఆదోని నియోజకవర్గం లో జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చిన వారే జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుంటారని ఆదోని నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి మల్లప్ప అన్నారు బుధవారం జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు సమావేశాన్ని ఉద్దేశించి మల్లప్ప మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో పనిచేయడం జరుగుతుందని గుర్తు చేశారు ఈనెల 26వ తేదీ నుండి క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతుందని తెలియజేశారు పార్టీ అభివృద్ధి కోసం సభ్యత్వం నమోదు సందర్భంగా పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రూ 2 కోట్లు పార్టీకి విరాళం ప్రకటించడం హర్షించదగ్గ విషయం అన్నారు .ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల సభ్యత్వం తీసుకున్న సభ్యులు ఉన్నారని గుర్తు చేశారు ప్రస్తుతం ప్రారంభిస్తున్న సభ్యత్వం నమోదు కార్యక్రమం



రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షలకు పైగా చేయాలన్నదే పార్టీ ముందున్న లక్ష్మన్నారు 27వ తేదీన పట్టణంలోని ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ లో సభ్యత్వం నమోదు కార్యక్రమాలపై నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హాజరవుతున్నారని గుర్తు చేశారు ఆదోని నియోజకవర్గంలో 3,500 సభ్యత్వాలు మాత్రమే ఉన్నాయని ప్రస్తుతం ప్రారంభమవుతున్న సభ్యత్వ నమోదు 10 వేలు సభ్యత్వాలు చేయడం జరుగుతుందన్నారు సభ్యత్వం నమోదు కార్యక్రమానికి నియోజకవర్గం నుండి 88 మంది నీ సంపాదకులుగా గుర్తించడం జరిగిందని వారి ద్వారానే సభ్యత్వం నమోదు కార్యక్రమాలు జరుగుతాయని గుర్తు చేశారు సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ 5 లక్షలు బీమా సౌకర్యం ఉంటుందన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు మంజూరైన చెక్కులను మూడు పార్టీలకు చెందిన ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఒకే తాటిపైకి వచ్చి పంపిణీ చేస్తే బాగుంటుందని గుర్తు చేశారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న జనసేన పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు భావితరాల బంగారు భవిష్యత్తు కోసం జనసేన పార్టీ సభ్యత్వం ఎంతో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు జనసేన పార్టీకి పదవులు ముఖ్యం కాదు ప్రజా అభిమానమే ముఖ్యమన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన తర్వాతే ప్రజల వద్దకు వెళ్తామని గుర్తు చేశారు ఆయనతోపాటు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రేణు వర్మ మండల అధ్యక్షులు తాహెర్ వలి మండల నాయకులు పులి రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాల నమూనాలపై.. ఆహార భద్రత అధికారుల దాడులు

**: లాక్టోమీటర్ ద్వారా పాల సాంద్రత మరియు స్వచ్ఛతను పరీక్షించారు..**





**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** ఆహార భద్రత కమిషనర్ మరియు డైరెక్టర్ ఆదేశాల మేరకు కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లో పాల నాణ్యతను తనిఖీ చేసేందుకు అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నారు. ఈరోజు తెల్లవారుజామున నుండి దాడులకు దిగిన ఫుడ్ సేఫ్టీ అధికారులు అమ్మ హాస్పిటల్ లైన్ లోని పాల కేంద్రాలలో తనిఖీలు చేశారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కె. కుర్మానాయకులు ఆధ్వర్యంలో నంద్యాల మరియు కర్నూలు జిల్లాల్లోని మిల్క్ బూత్‌లు, తయారీ యూనిట్లు మరియు రిటైల్ షాపులపై దాడులు నిర్వహించి పాల నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా కే కుర్మా నాయకులు మాట్లాడుతూ సేకరించిన పాల నమూనాలను హైదరాబాద్ లోని నాచారం ల్యాబ్ కు పంపించనున్నట్లు, ఆయన తెలిపారు. ముఖ్యంగా గాయత్రి మిల్క్ మరియు వల్లభ మిల్క్ నమూనాలను పరీక్షల నిమిత్తం సేకరించామని వాటిలో పాల సాంద్రత 32 నుండి 36 శాతం ఉండాల్సిగా అయితే తక్కువగా 30శాతం వరకే ఉండటం గమ నించి ల్యాబ్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. కర్నూలు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ రాజగోపాల్ రావు మాట్లాడుతూ, లాక్టోమీటర్ ద్వారా పాల సాంద్రత మరియు స్వచ్ఛతను పరీక్షించినట్లు తెలిపారు. పాలల్లో స్టార్చ్ (మైదా వంటి పిండి పదార్థాలు) కలిపి ఫ్యాట్ శాతాన్ని కృత్రిమంగా పెంచుతున్నారనే అనుమానంతో ఈ తనిఖీలు చేపట్టారు. ఇంకా లైసెన్స్ లేని మిల్క్ బూత్‌లు మరియు కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే కొన్నింటికి నోటీసులు జారీ చేశామని అధికారులు హెచ్చరించారు. రాబోయే ఐదు రోజుల్లో మరిన్ని తనిఖీలు నిర్వహించి పది నమూనాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే వారిపై రాజీలేని పోరాటం చేస్తామని ఆహార భద్రత అధికారులు స్పష్టం చేశారు.

## చిన్నారిపునర్విక వైద్యం కోసం పియం సహాయనిధి

**నంద్యాల, పిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి :**



నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రములోనియంపి డాక్టరు బైరెడ్డి శబరి ప్రజాదర్బారు ఇచ్చిన మాట ప్రకారము పియం సహాయనిది చిన్నారి పునర్విక రూ 50లక్షలు మంజూరు చేయించారు. వివరా లోకి వెళ్లితే ఇటీవల యంపి తన కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బారులో చిన్నారి పునర్విక తల్లిదండ్రులు తమకుమార్తె అరుదైన వ్యాదితో బాదపడుతుందని వైద్యం కోసం సహాయాం కోరుతూ వినతి పత్రము సమర్పించినట్లు యంపి పోన్‌ద్వారా చెప్పారు. వారి అవేదనన విని సహాయం చేయిస్తానని మాట ఇచ్చామన్నారు. నా ప్రయత్నము పలితము గా పునర్వికచికిత్స కోసం ప్రదాని సహాయ నిధి నుంచి రూ 50లక్షలు అర్థిక సహాయం మంజూరైదని చెప్పారు. ఇది పునర్విక కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చే విషయమన్నారు. ఈ సహాం సాద్యమమ్యేలాసహకరించి కేంద్ర,ప్రభుత్వానికి ముఖ్యంగా కేంద్ర వైద్యఆరోగ్య మంత్రి జేపి నడ్డాకు హృదయపూర్వక కృషనఓతలు తెలిపారు.ప్రజల అరోగ్యమే తన మొదటి కర్తవ్యమని చెప్పారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర సెక్రటరీగా అచ్చిరెడ్డి



**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని ర్నాభూపాల్ రెడ్డి మరియు యువనాయకుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి లను వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర సెక్రటరీగా నియమితులైన యం. అచ్చిరెడ్డిఈ సందర్బంగా వారిని కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన యం. అచ్చిరెడ్డి ఈ సందర్బంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కొరకు పాటుపడే ప్రతి ఒక్కరికి పదవులు వరిస్తాయని పార్టీ కొరకు పాటుపడాలని అచ్చిరెడ్డి ను అభినందించారుఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎద్దుల శివారెడ్డి, జగదీష్, 27వ వార్డు సాయి, ఇలియాస్ భాష,పల్లె మధు మోహన్ రెడ్డి, దుర్గ ప్రసాద్, గోకులపాడు అర్జున్, మధు పాల్గొన్నారు.

## నాగరాజు శెట్టిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**బనగానపల్లె ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

నంద్యాల పట్టణంలో ఉదయానంద హాస్పిటల్ నందు నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య సంఘానికి చెందిన బొగ్గవరపు నాగరాజు శెటి కి ప్రమాదం జరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్లమెంట్ మాజీ శాసనసభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి ఆర్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల జి జేంద్రరెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి లు తెలుసుకొని హాస్పిటల్ కు వెళ్ళి అతని ఆరోగ్యం పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారి వెంట వైఎస్ఆర్సిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి అంబటి రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దైవానుగ్రహం ఉంటే మనుషుల మనుగడ సాధ్యం



**కోవెలకుంట్ల, పిబ్రవరి 25,ప్రభాతవార్త**

మానవులు దైవానుగ్రహము ఉంటే వారు మనుగడ సాధ్యమౌతుందని మాజీ యంయల్ఎ కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారము కోవెలకుంట్ల పట్టణంలో ఉన్న అష్టలక్ష్మికళ్యాణ వెంకటేశ్వర స్వామి మూడవ వార్శికోత్సవ సందర్బముగా మాజీ యంయల్ఎ కాటసానిమరామిరెడ్డి అవుకు వైసిపి మండల అద్యక్షులు కాటసాని తిరుపాలరెడ్డిలు స్వామిని అయన దర్శించుకున్నారు. ఈసందర్బముగాఅలమయపండితులు అయనకు పూర్ణకుంబాబిషేకముతో స్వాగతము పలికి అశీర్వదించారు. ఈసందర్బము అయన మాట్లాడుతు ఎంత వ్యక్తులకు అయిన దైవము అనుగ్రహము లేని మనుగడ సాధ్యము కాదని చెప్పారు. ఈయన వెంట బివినాగార్జునరెడ్డి భీమిరెడ్డి ప్రతాపరెడ్డి చిక్కేపల్లిప్రసాదరెడ్డి దాదు రామసుబ్బారెడ్డి రాంభూపాల్‌రెడ్డి ,చిక్కెపల్లి రామకృష్ణారెడ్డి యల్‌విసుదాకరరెడ్డి శ్రీనివాసనాయక్ అంబటిరవికుమారరెడ్డి

# కూటమి ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారు

**- ఎమ్మెల్యే విరుపాక్షి**

**హాలహర్వి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;**

కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కూటమి ప్రభుత్వంపై ప్రజలు నమ్మకం కోల్పోయారని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. బుధవారం హాలహర్వి మండలం మెదేహాల్ గ్రామంలో ఆయన ఓ శుభకార్యానికి హాజరయ్యారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకు సంబందించిన హెరిటేజ్‌కు లాభం చేకూర్చడమే లక్ష్యంగా తిరుపతి లడ్డుపై అపవిత్రమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. నిత్యం బూట్లు



వేసుకుని పూజలు చేసే సీఎం చంద్రబాబుకు భక్తి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. తిరుమల లడ్డు ప్రసాదం వివాదం వెనుక ఉన్న అసలు మాస్టర్ ప్లాన్ హెరిటేజ్ సంస్థకు లాభం చేకూర్చడమేనన్నారు. గతంలో కేజీ నెయ్యి రూ.321 ఉంటే దాన్ని కూటమి ప్రభుత్వం రూ.658కి పెంచి హెరిటేజ్ అనుబంధం ఇందాపర్ డెయిరీకి చంద్రబాబు కట్టబెట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక తిరుపతి, శ్రీశైలం, సింహాచలంలో వరుసగా ప్రసాదాలు అపశృతులు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెరిటేజ్ ఇందపూర్ డెయిరీల మధ్య సంబంధాలపై శాసనమండలిలో చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు వీరేషప్ప, నాయకులు యల్లప్ప, బాలరాజు, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు విస్తృతంగా అవగాహన

**నంద్యాల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధిః**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్‌బాష ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నూనెపల్లి, బొమ్మలసత్రం మరియు హైవేలలో హెల్మెంట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని హైవేలలో



ప్రయాణించే సమయాల్లో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఇది మీ యొక్క భద్రత కొరకేనని గుర్తించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవతప్పిదం వల్లనే జరుగుతున్నాయని ప్రతిఒక్కరు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలుః మోటార్ సైకిల్‌పై ప్రయాణించే ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మోటార్ సైకిల్‌పై ట్రిబుల్ రైడింగ్ చేయరాదని, అతివేగంగా వాహనాలు నడపరాదు, మైనర్లు వాహనాలు నడపరాదని, ఆటలో పరిమితికి మించి సరుకులను, ప్రయాణికులను చేరవేయరాదని పేర్కొన్నారు.

# ఉరుకుంద ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పాండురంగయ్య శెట్టి ప్రమాణ స్వీకారం

**: టిడిపి నాయకుల రాజీనామా పర్వంలో.. భారీ పోలీసు బందోబస్తుతో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం ..**

**ఆదోని క్రైమ్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పాండురంగయ్య శెట్టి నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేయగా. కొన్ని అవంతరాలు ఎదురు కావడంతో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ



మంత్రాలయం ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, ట్రస్ట్ బోర్డు చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.



# పాలకేంద్రాలపై అప్రమత్తమైన సేఫ్టీ అధికారులు తనిఖీలు ముమ్మరం

**నంద్యాల, పిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి :**

రాష్ట్ర వ్యాప్తంగా పాల కత్తీలపై ఫుడ్ సేఫ్టీ అదికారులు దాడులు చేపట్టారు. పాల కత్తీ పాలతో ప్రాణాలు కొందరికి అస్వస్థతకు గురికావమడుతో ప్రభుత్వంపాల విక్రయకేంద్రాలపై దాడులు నిర్వహించాలని అదేశాలు జారీ చేసింది. ఈ నేపద్యములోనంద్యాల పట్టణంలో అర్మన్,రూరల్ ఫుడ్ సేఫ్టీఅదికారులు తనికీలు ముమ్మరము చేపట్టారు. పాలను ప్రత్యేక కిట్ల ద్వారా సరపరా చేస్తున్న కేంద్రాలపై దాడులు చేపట్టారు. మరో వైపు చిన్ని చిన్న పాల కేంద్రాలపై దాడులు చేస్తున్నారు.కాన పెద్ద పెద్ద పాలకేంద్రాల్లోసైతబము తనికీలు చేయాలని పలువురు అంటున్నారు. మరోవైపు ఇచ్చే పాలు ఇచ్చే ముగజీవాలకు అదికముగా పాలు ఇచ్చేవిదముగా ఇంజెక్షన్‌లు వేయడము కూడా



అరికట్టాలని కోరుతున్నారు. అ ఇంజెక్షన్లు విక్రయాలు లేకుండా అరికడితే స్వచ్ఛమైన పాలు లబిస్తాయని అంటున్నారు సంఘటన జరిగినప్పుడు క్కాఉండా నిత్యము ఫుడ్ సేఫ్టి అదికారులు తనికీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ తనికీలు ఒక్క జిల్లా కేంద్రములోనే కాకుండా మండల, నియోజక వర్గం, అలాఏగ గ్రామీణ ప్రాంతాల్లో కూడా తనికీలు చేపట్టాని వినియోగదారులు కోరుతున్నారు. ముఖ్యంగా బనగానపల్లె, కోవెలకుంట్ల, ఆత్మకూరు, ముఖ్యంగా అల్లగడ్డ, చాగలమర్రి పాణ్యం లాంటి మండల కేంద్రాలో తనికీ చేస్తే కత్తీ పాల వ్యాపారము గుట్టురట్టు అవుతుంది. బుదవారము నంద్యాలలోని ఒకూరగాయల మార్కెట్, సమీపములో బేకరీలు దుఖాణాలో తినుబండారాలు విక్రయ్చుఏ వారిపై స్పెషల్‌న డ్రైవ్ ఏర్పాటు చేసేందుకు అదికారులుయ సిద్ధకావాలని కోరుతున్నారు.చాలా చోట్ల ఎలాంటి అనుమతులు లేకుండా కొన్నింటికి అనుమతి ఉండి కూడా రెనివల్ లేకుండా దుకాణాలు విచ్చలవిగా నడుపుతున్నారు. అలాంటి వాటిపై దాడులు చేపట్టి ప్రభుత్వంకు అదాయ మార్గాలు చేపట్టాని కోరుతున్నారు.

# ఈనామ్ 2.0 సర్వర్ మొరాయింపు..

**: మార్కెట్ యార్డ్‌లో రైతుల ఆందోళన..**

**: ఓటిపి ఇబ్బందుల్లో రైతులు**

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈనామ్ పోర్టల్ లో కొత్తగా ప్రవేశపెట్టిన వెర్షన్ 2.0 సాఫ్ట్‌వేర్ సమస్యల వల్ల మార్కెట్ యార్డ్‌లో లావాదేవీలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ముందస్తు సమాచారం లేకుండా కొత్త నిబంధనలు అమలులోకి రావడంతో ఏమీ తెలియని రైతులు అయోమయానికి గుర య్యారు. ఒక సందర్బంలో మా ఆధార్ కార్డు ఎందుకు, సెల్ఫోన్ ఎందుకు, ఓటీపీ ఎందుకు చెప్పాలి, అలా చెప్తే మా డబ్బులు పోతాయని టీవీలలో సెల్ ఫోన్లలో ఎక్కువగా చెబుతున్నారు కదా మరి, మీరు ఎందుకు అడుగుతున్నారు. అని వ్యాపారస్తులను నిడదీసిన పరిస్థితి తలెత్తింది. పరిస్థితిని గమనించలేని రైతులు ఒకరోజు ముందుగా వచ్చిన సమాచారంతో వ్యాపారస్తులు రైతులకు 2.0 వర్షన్ గురించి పూర్తిగా చెప్పే సమాచారం లేకుండా, వారికి అవగాహన ఇవ్వలేకపోయామని వ్యాపారస్తులు అంటున్నారు. కొత్త విధానం ప్రకారం ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్‌కు వచ్చే ఓటిపి ని నమోదు చేయడం తప్పనిసరి చేశారు. ఒకేసారి వందలాది మంది రైతులు లాగిన్ అవ్వడానికి ప్రయత్నించడంతో సర్వర్లు మొరాయించాయి, దీనివల్ల గంటల తరబడి నిరీక్షణ తప్పలేదు. త్వరగా పనులు జరగకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేయగా, పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని సర్దుబాటు చేశారు. సాంకేతిక సమస్యల నేపథ్యంలో చివరకు ఆన్‌లైన్ విధానాన్ని పక్కన పెట్టి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి మాన్యువల్ పద్ధతిలో టెండర్లు నిర్వహించి కొనుగోళ్లు చేపట్టారు. ప్రభుత్వం ఇలాంటి మార్పులు చేసేటప్పుడు సర్వర్ సామర్థ్యాన్ని పెంచాలని మరియు



రైతులకు అవగాహన కల్పించాలని అటు వ్యాపారస్తులు, ఇటు రైతులు కోరుతున్నారు. ..ఈ విషయమై మార్కెట్ యార్డ్ కమిటీ కార్యదర్శి ఆర్. జయలక్ష్మి ను వివరణ అడగగా ఒకరోజు ముందుగా సర్క్యులర్ వ్యాపారస్తులకు పంపడం జరిగిందని. అయితే అవగాహన పెంచేంత సమయం లేనందున, ఈ పరిస్థితి తలెత్తిందని తెలిపారు.

## గాదిలింగేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.2.68 లక్షలు

**హాలహర్వి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త;**

మండలంలోని గూళ్యం గ్రామంలో శ్రీ గాదిలింగేశ్వర స్వామి జోడు రథోత్సవ ఉత్సవాల సందర్భంగా బుధవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఈఓ రాధాకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఈఓ రాధాకృష్ణ మాట్లాడుతూ



గాదిలింగేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.2.68 లక్షలు వచ్చినట్లు తెలిపారు. అత్యవసరంగా తాత్కాలిక హుండీలను మాత్రమే లెక్కించినట్లు ఆయన తెలిపారు. ఈ హుండీ ఆదాయాన్ని దేవాలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని తెలిపారు. కమిషనర్ అనుమతి తీసుకున్న తర్వాత పెద్ద హుండీల లెక్కింపు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రకాష్, పూజారి మల్లన్న, యల్లప్ప, డీపీ గాదిలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసులు వేగంగా పరిష్కారానికి చర్యలు

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాధ్**



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్తః**

నగరపాలకకు సంబంధించి వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులు వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ పి విశ్వనాథ్ అధికారులను అదేశించారు. బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కోర్టు కేసుల స్థితిగతులపై అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులంపై ప్రత్యేక దృష్టిసారించి పిటిషనర్‌దారు న్యాయవాదులతో సమన్వయం చేసుకొని వేగవంతంగా పరిష్కరించేదిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. కౌంటర్ల దాఖలు, న్యాయస్థానాల అదేశాల అమలు వంటి ప్రక్రియలను సకాలంలో పూర్తిచేయాలని అధికారులను అదేశించారు. సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డా.నాగ ప్రసాద్ బాబు, ఇంజార్టీ సిటీప్లానర్ ప్రదీప్‌కుమార్ లీగల్ అద్వయిజర్ కృష్ణమూర్తి, సూపరింటెండెంట్ సుబ్బన్న, మంజూర్ బాష, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి బిసి దంపతులు

**నంద్యాల పిబ్రవరి 25,ప్రభాతవార్తప్రతినిధి :**



విజయవాడ కనకదుర్గమ్మను రాష్ట్రరోడ్డుభవనాలు, పెట్టు బడులు, మౌళికవసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి దంపతులు బుదవా రము తెల్లవారుజామున దర్శించు కున్నారు. రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి దంపతులు బిసిజనార్ధనరెడ్డి బిసి ఇందరమ్మలు అమ్మవారి సన్నిదికి చేరుకోగనే అక్కడ అలయ అచారము ప్రకారము పూర్ణకుంబాబిషేకముతో దంపతులకు స్వగతము పలికారు. అనంతము అలయంలో దంపతులను అశీర్వదించారు.

## కొనసాగుతున్నన్యాయవాదుల నిరసన

**: భారీ ర్యాలీ.. ఎస్పీకి ఫిర్యాదు**

**కర్నూలు లీగల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

అడ్వకేట్ పవన్ కుమార్పై సీఐ దాడి చేసిన ఘటనపై న్యాయవాధుల నిరసన కొనసాగుతోంది. బుధవారం జిల్లా కోర్టు నుంచి ఎస్పీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐ పవన్పై విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని తీవ్ర పరిగనిస్తున్నామని ఖండించారు. అతడిని సస్పెండ్ నినాదాలు చేశారు. అనంతర ఎస్పీని కలిసి ఫిర్యాధు పత్రం అందజేశారు. ఈమేరకు ఎస్పీ దీనిపై పూర్తి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు సభ్యులు, అధిక సంఖ్యలో న్యాయవాధులు పాల్గొన్నారు.

## కర్నూలు మెడికల్ కాలేజీలో పరిపాలనా మార్పులు



**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

కర్నూలు మెడికల్ కాలేజ్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న హరిశంకర్ ను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) గా రీజినల్ నర్సింగ్ ట్రైనింగ్ సెంటర్, గుంటూరుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో పి. వేణుగోపాల్ ను ఇన్‌చార్జ్ కార్యాలయ సూపరింటెండెంట్ గా నియమిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పరిపాలనా మార్పులతో కళాశాల కార్యాలయ పనులు సజావుగా కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

## ఏపీ సీఎస్ విజయానంద్ పై హైకోర్టు సీరియస్..

**: ఆదోని డి.ఎస్.పి హేమలత విజయవాడ హెడ్ క్వాటర్ కు రిపోర్ట్ చేసుకోమని ఆదేశాలు..**

**ఆదోని క్రైమ్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గ్రూప్1 2018 బ్యాచ్ మెయిన్ పరీక్షలకు సంబంధించి హైకోర్టు ఉత్తర్వుల తో ఈ పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులను ప్రాధాన్యత లేని పోస్టులకు బదిలీ చేయాల్సి ఉండగా ఆదోని డీఎస్పీ హేమలత కూడా ఉండడం విధాతమే విజయవాడ హెడ్ క్వార్టర్ లో రిపోర్ట్ చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఛీఫ్ సెక్రటరీ విజయానంద్